షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 2 సంచిక : 18 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులసెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 30 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 18 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 30 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## అరేబియా సముద్ర జలాల్లో 500 కిలోల డ్రగ్స్ స్వాధీనం

- శ్రీలంక జెండాతో కూడిన రెండు ఫిషింగ్ బోట్లలో అక్రమంగా తరలిస్తున్న డ్రగ్స్
- భారత్ – శ్రీలంక నౌకాదళాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 500 కిలోల డ్రగ్స్ స్వాధీనం
- సీజ్ చేసిన డ్రగ్స్‌ను శ్రీలంకకు అప్పగించినట్లు వెల్లడి



## ప్రభుత్వ ఏర్పాటుపై సానుకూల చర్చలు..

- రెండు రోజుల్లో సీఎంపై నిర్ణయం : ఏక్‌నాథ్ షిండే
- మిత్రపక్షాల మధ్య మంచి సమన్వయం ఉంది
- త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడి
- మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది.






## ఎన్నికల ఫలితాలు ఓ సవాల్

- ఐక్యంగా పార్టీని బలోపేతం చేయాలి: ఖర్గే దిశానిర్దేశం
- పార్టీ బలంగా ఉంటేనే వ్యక్తులు బలంగా ఉంటారు
- సంస్థాగతంగా కింది స్థాయి నుంచి పార్టీని బలపోతం చేయాలి
- జాతీయ సమస్యలే కాకుండా, రాష్ట్ర స్థాయి సమస్యలను కూడా ఎజెండా తీసుకుని పార్టీ పోరాటం సాగించాలి
- ఎన్నికలకు ఏడాది ముందే సన్నాహాలు చేసుకోవాలి
- విజయాలకు నూతన పద్ధతులను అవలంభించాయి

# స్వర్ణాంధ్ర విజన్-2047

- విజన్ డాక్యుమెంట్‌పై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష
- స్వర్ణాంధ్ర విజన్ 2047కు సంబంధించిన విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణకు చర్యలు
- రాష్ట్రంతో పాటు జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి వరకు అభివృద్ధి కోసం ఈ విజన్ డాక్యుమెంట్




**అమరావతి**

అక్షర క్రమంలోనే కాదు.. అభివృద్ధిలో సైతం దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా స్వర్ణాంధ్ర విజన్ 2047కు సంబంధించిన విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణకు చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం అమరావతిలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌రూపకల్పనపై ఈ సందర్భంగా కీలక అంశాలను చర్చించారు. గత అసెంబ్లీ సమావేశాల్లో స్వర్ణాంధ్ర విజన్-2047 డ్రాఫ్ట్ డాక్యుమెంట్‌ను శాసనసభ ద్వారా ప్రభుత్వం ప్రజల ముందు - మిగతా3లో

## అందుకు వైఎస్ జగన్‌కి ఆస్కార్ ఇవ్వాలి

- దమ్ముంటే ఆయన సవాల్‌ను స్వీకరించాలి.. షర్మిల ఆసక్తికర ట్వీట్!
- మరోసారి సెకీ ఒప్పందం విషయమై 'ఎక్స్' వేదికగా జగన్‌పై షర్మిల విమర్శలు
- అబద్ధాలను అందంగా అల్లడంలో మాజీ సీఎంకు ఆస్కార్ ఇవ్వాలని ఎద్దేవా
- అదానీ వల్ల ఆర్థికంగా లబ్ధి పొందలేదని బైబిల్ మీద ప్రమాణం చేయాలంటూ సవాల్



**అమరావతి**

మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. అబద్ధాలను అందంగా అల్లడంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌కి ఆస్కార్ అవార్డు ఇవ్వాలని షర్మిల వ్యాఖ్యానించారు. శాలువాలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. "2021 మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ 2.49 పైసలకు కొన్నందుకు శాలువాలు కప్పాలా ? అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50 పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా? అదానీతో - మిగతా3లో

## ఏపీలో కూటమిపై వ్యతిరేకత మొదలైంది

- ప్రజల తరఫున పోరాటం చేయాలని శ్రేణులకు వైఎస్ జగన్ పిలుపు
- అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్న టీడీపీ వైనాన్ని ఎండగట్టాలని
- ఆరు నెలల్లోనే వైసీపీ పాలనను, కూటమి పాలనను ప్రజలు బేరిజు వేసుకుంటున్నారు.
- ప్రభుత్వాన్ని విమర్శించే వారిపై తప్పుడు కేసులు పెడుతూ జైలుకు పంపుతున్నారు
- వైసీపీ పాలన అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలు చర్చించుకుంటున్నారు
- ప్రతి బుధ, గురువారాలు కార్యకర్తలతో భేటీ!

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ అధ్వాన్న పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, నాయకులు, కార్యకర్తలు ప్రజల తరఫున పోరాటం చేయాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్న టీడీపీ వైనాన్ని ఎండగట్టాలని సూచించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా నాయకులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి హామీలపై నాయకులను నిలదీయాలని సూచించారు. ఆరునెలల కాలంలోనే వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని - మిగతా3లో





## జనవరి నుంచీ రాజధానిలో పనులు ప్రారంభం

- మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ
- ఈఎస్ఐ ఆసుపత్రితో పాటు మెడికల్ కాలేజీ ఏర్పాటుకు 20 ఎకరాలు కేటాయింపునకు సబ్ కమిటీ ఆమోదం
- సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్స్ అండ్ డిజైన్‌కు 5 ఎకరాలు
- ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీకి 0.8 ఎకరాలు

## 'ఆప్'తో పొత్తుకు నో

- ఒంటరి పోరుకు కాంగ్రెస్ నిర్ణయం
- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ
- ఏ పార్టీతోనూ పొత్తులుండవని స్పష్టం
- ఎన్నికల అనంతరమే ముఖ్యమంత్రి ఎవరనే దానిపై కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నిర్ణయం

## గంజాయికి ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారింది

- కాకినాడ పోర్టులో పవన్ తనిఖీలు
- అధికారులు నాకు సహకరించడం లేదు- పవన్ కళ్యాణ్
- ఎదురుగా షిప్‌లో చిన్న చిన్న షిప్ నుంచి సరుకులు దింపుతూ ఎగుమతి చేస్తున్నారు
- నేను తనిఖీకి వచ్చే సమయంలో ఎస్పీ సెలవుపై వెళ్లడం అనుమానం కలిగిస్తోంది
- కాకినాడ పోర్టును తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**కాకినాడ**

గంజాయికి ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిందని, కాకినాడ పోర్టులోకి వెళ్లి స్టెల్లా అనే ఓడను పరిశీలించేందుకు వెళ్తే తనకు అధికారులు సహకరించలేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎదురుగా షిప్ లో చిన్న చిన్న షిప్ నుంచి సరుకులు దింపుతూ ఎగుమతి చేస్తున్నారని పేర్కొన్నారు. పోర్టులో ఎగుమతి ఎలా జరుగుతుంది, ఎవరు చేస్తున్నారని అడిగితే తమకు నో అబ్జెక్షన్ - మిగతా3లో

# గంజాయికి ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారింది

-మొదటిపేజీ తరువాయి

సర్టిఫికెట్ ఉందని చెప్పడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు.ఏపీకి 975 కిలోమీటర్ల తీరం కలిగి ఉంది. తీర ప్రాంతం మనకు ఎంత బలమో, అంత బలహీనత. గతంలో విశాఖపట్నానికి ఘాజీ అనే పాకిస్తాన్ సబ్ మెరైన్ రావడానికి నిదర్శనం. విదేశాల నుంచి ఆర్డీఎక్స్ దిగుమతి చేసుకోవచ్చు. గ్యాస్ నిక్షేపాల లాంటి సంస్థలు ఉన్నాయి. వంద కిలోల ఆర్డీఎక్స్ తీసుకొచ్చినా చూసే నాథుడే లేడు. ఇది కేవలం బియ్యానికి సంబంధించిన విషయం కాదు. పాకిస్తాన్ ఉగ్రవాది కసబ్ లాంటి వాళ్లు కరాచీ నుంచి ఎలా వచ్చారు. మనకు తూర్పు తీరంలో సముద్రమార్గంలో రక్షణ లేదు. ఎస్పీకి మొదటినుంచీ చెబుతున్నా. వారి నుంచి మాకు కనీసం రిపోర్టు రాలేదు. కలెక్టర్, కొండబాబు, సివిల్ సప్లైస్ చైర్మన్ సుధీర్ లాంటి వారు ఎంతో కొంత బియ్యాన్ని పట్టుకుని ఉక్కుపాదం మోపుతున్నారు. – ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్టెల్లా అనే షిప్‌లో టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యాన్ని అధికారులు సీజ్ చేశారని, దీని మీద చర్యలు తీసుకోవాలని చూస్తే ఇది పెద్ద నెట్‌వర్క్ అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈరోజు తనకు షెడ్యూల్ లేకున్నా, ఢిల్లీ నుంచి వచ్చాక కాకినాడ పోర్టుకు తాను వస్తానని తెలియగానే రావొద్దు సార్ వేలాది జీవితాలు దీని మీద ఆధారపడి ఉన్నాయని ఫోన్లు, మెస్సేజ్‌లు వచ్చాయని పవన్ కళ్యాణ్ తెలిపారు. డిప్యూటీ సీఎం అయిన తనకే కాకినాడ పోర్టులో స్టెల్లా అనే ఓడను పరిశీలించేందుకు అధికారులు సహకరించడం లేదని సంచలన విషయాలు చెప్పారు. నాదెండ్ల మనోహర్ దీనిపై పోరాటం చేస్తే విషయం వెలుగులోకి వచ్చినా, చర్యలు తీసుకోవడానికి వీలు కావడం లేదంటే.. ఇది చాలా పెద్ద నెట్‌వర్క్ అన్నారు.ఏపీ నుంచి



విదేశాలకు కాకినాడ పోర్టు ద్వారా అక్రమంగా టన్నుల కొద్దీ బియ్యం తరలించడాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం నాడు కాకినాడ పోర్టుకు వెళ్లి తనిఖీలు చేపట్టి.. అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న సీజ్ చేసిన బియ్యాన్ని పరిశీలించారు. కాకినాడ పోర్టులో సీజ్ చేసిన టన్నుల కొద్ది బియ్యాన్ని పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న తరువాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో అక్రమంగా బియ్యం తరలించారని ఆరోపించారు. నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ఆరోజు డ్రోన్ విజువల్స్ తీసి ప్రపంచానికి తెలిసేలా చేశాం. ఇప్పుడు కాకినాడ పోర్టుకు 1000 నుంచి 1100 లారీల బియ్యం వస్తుంది. ఇక్కడి నుంచి ప్రపంచానికి బియ్యం సరఫరా అవుతుంది. కానీ కాకినాడ పోర్టుకు కేవలం 16 మంది సెక్యూరిటీ ఉన్నారు. నాదెండ్ల మనోహర్ బియ్యం పట్టుకుని కేసులు పెట్టించి సీరియస్ అయితే అధికారులు స్పందిస్తున్నారు. తూర్పు తీరంలో దేశ భద్రతకు ముప్పు పొంచి ఉందని, వందల కిలోల ఆర్డీఎక్స్ మన దేశంలోకి తీసుకువచ్చినా పట్టించుకునే నాథుడు లేడన్నారు. భద్రత పెంచాల్సిన అవసరం ఉందని, ప్రధాని మోదీతో ఈ విషయంపై ఏపీ ప్రభుత్వం మాట్లాడుతుందని పవన్ కళ్యాణ్

# అందుకు వైఎస్ జగన్‌కి ఆస్కార్ ఇవ్వాలి

-మొదటిపేజీ తరువాయి

ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా ?

ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు ? రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు ? ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా ? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడైనా ఉందా ? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి గారు సమాధానం చెప్పాలి.

నిజమే.. అదానీతో మీ ఒప్పందం రాష్ట్రంలోనే కాదు అంతర్జాతీయంగా చరిత్ర. అదానీ కలవడం ఒక చరిత్ర. రూ.1750 కోట్లు నేరుగా ముఖ్యమంత్రికి ముడుపులు ఇవ్వడం చరిత్ర. ఎవడు కొనేందుకు ముందుకు రాని విద్యుత్‌ను బంపర్ ఆఫర్‌గా ప్రకటించుకోవడం చరిత్ర. గంటల్లోనే క్యాబినెట్ పెట్టడం చరిత్ర. ప్రజా అభిప్రాయం లేకుండా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చరిత్ర. అదానీ కోసం అన్ని టెండర్లు రద్దు చేయడం చరిత్ర. ఒక వ్యక్తి స్వప్రయోజనాల కోసం ఏపీ రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.1.67 లక్షల కోట్ల



భారాన్ని మోపడం చరిత్ర. ప్రపంచం మొత్తం ఇప్పుడు తమరి అవినీతి గురించి మాట్లాడుకోవడం మీ గొప్ప చరిత్ర. భూగోళం అవినీతి పరుల జాబితాలో మీపేరు చేరడం మీకు పెద్ద చరిత్ర. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన రిపోర్ట్ లో నాపేరు ఎక్కడుందని బుకాయించే జగన్... ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్ అంటే ఆనాడు మీరు కారా.. ఆ కుర్చీలో మీరు కాకుండా మిమ్మల్ని నడిపించే వాళ్లు కూర్చున్నారా..? ఇదేం ఆఫ్ బేస్ట్ నాలెడ్జ్ ? ఇదేం అహంకారపు తిరస్కరణ సమాధానం..? మీరు అవినీతి చేశారని చెప్పింది మేము కాదు. అమెరికా అధికారిక దర్యాప్తు సంస్థలు ఎఫ్‌బీఐ, ఎస్ఈసీ స్వయంగా రిపోర్ట్ ఇచ్చాయి. సోలార్ పవర్ ఒప్పందాల్లో రూ.1750 కోట్లు ఏపీ చీఫ్ మినిస్టర్‌కి ఇచ్చారని తమ దర్యాప్తు లో కుండబద్దలు కొట్టాయి. ముడుపులు ముట్టాకే ఒప్పందాలు చేసుకున్నారని ఓ వంద పేజీల రిపోర్ట్ కూడా ఇచ్చాయి. వివిధ సోర్స్ ల నుంచి సాక్ష్యాలు, ఆధారాలు సమీకరించాం అని రిపోర్ట్ లో స్పష్టంగా పేర్కొన్నాయి.

గత టీడీపీ ప్రభుత్వం ఎక్కువ ధరకు పీపీఎల్ చేసుకుందని, రూ.35వేల కోట్ల భారం వేసిందని చెప్పే మీరు..అధికారంలోకి వచ్చాక గాడిదలు కాశారా ? టెండర్లు రద్దుతో ఎందుకు సరిపెట్టారు ? ఎందుకు విచారణ జరిపించలేదు ? లాంగ్ స్టాండ్ ఒప్పందాలతో నష్టమని తెలిసి అదానీకి 25 ఏళ్లు రాష్ట్రానికి తాకట్టు పెట్టినప్పుడే మీకెంత ముట్టాయో అర్థమవుతోంది. గంగవరం పోర్టును అడ్డికి పావుసేరు లెక్కన రూ.640 కోట్లకే అమ్మినప్పుడే మీ ముడుపుల బంధం ఏపాటితో తెలిసిపోయింది. రాష్ట్రాన్ని బ్లాంక్ చెక్కులా అదానీకి కట్టబెట్టినప్పుడే మీ వాటాల సంగతి తేలిపోయింది. నిజంగా అదానీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి లేకుంటే, అదానీతో రహస్య ఒప్పందాలు జరగకుంటే, అమెరికా దర్యాప్తు సంస్థలు మీ మీద తప్పుడు ఆరోపణలు చేసి ఉంటే, మీరు అదానీ వల్ల ఆర్థికంగా లబ్ధి పొందలేదు అని బైబిల్ మీద ప్రమాణం చేయండి. దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి ఈ సవాల్‌ను స్వీకరించాలి" అని షర్మిల ట్వీట్ చేశారు.

# జనవరి నుంచీ రాజధానిలో పనులు ప్రారంభం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలో పనులు వచ్చే ఏడాది జనవరి నుంచి ప్రారంభమవుతాయని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. అమరావతి ప్రాంతంలో పలు సంస్థలకు భూ కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ సందర్భంగా కేబినెట్ సబ్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వాటి వివరాలను మంత్రి పొంగూరి నారాయణ వివరించారు.

ఈఎస్ఐ ఆసుపత్రితో పాటు మెడికల్ కాలేజీ ఏర్పాటుకు 20 ఎకరాలు కేటాయింపునకు సబ్ కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్స్ అండ్ డిజైన్‌కు 5 ఎకరాలు కేటాయించినట్లు చెప్పారు. ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీకి 0.8 ఎకరాలు కేటాయించామని చెప్పారు. ఇక బసవ తారకం క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు 15 ఎకరాలు కేటాయించామని వివరించారు. ఎల్ అండ్ టీ (లార్సన్ అండ్ టర్బో) స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌కి 5 ఎకరాలు కేటాయించామన్నారు. బ్రహ్మకుమారి ఎడ్యుకేషన్ సొసైటీకి 10 ఎకరాలు కేటాయించామని తెలిపారు.

టీటీడీకి గతంలో కేటాయించిన 25 ఎకరాలకు కేబినెట్ సబ్ కమిటీ పూర్తి అంగీకారం తెలిపిందని వివరించారు. గతంలో 131 మందికి భూములు ఇచ్చామని.. వాటితో పాటు కొత్త వారికి కూడా భూములు ఇస్తున్నామని తెలిపారు. అయితే గతంలో ఇచ్చిన వారికి అప్పటి ధరలకే భూములు



ఇస్తున్నామన్నారు. ధరల అంశంలో ఒక పాలసీ తయారు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి నారాయణ స్పష్టం చేశారు. వచ్చే నెలాఖరులోగా భూకేటాయింపులు పూర్తవ్వాలని ఉన్నతాధికారులను ఇప్పటికే ఆదేశించామని చెప్పారు. ఈ డిసెంబరు నెలాఖరుకల్లా 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, మిగతా టవర్ల నిర్మాణాలకు టెండర్ల ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. వచ్చే జనవరి నుంచీ రాజధానిలో పనులు ప్రారంభమవుతాయని మంత్రి పి.నారాయణ వెల్లడించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కేటాయించిన పలు సంస్థలకు సమయం ముగియడంతో మరోసారి వాటి గడువు పొడిగించినట్లు చెప్పారు.

2014లో రాష్ట్ర విభజన జరిగింది. అదే సమయంలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం కొలువు తీరింది. రాజధాని లేని రాష్ట్రం కావడంతో.. రాజధాని కోసం అన్వేషణ సాగింది. ఆ క్రమంలో రాజధానిగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని తుళ్లూరు ప్రాంతంలోని మొత్తం 29 గ్రామాలను ఎంపిక చేసి.. దానినికి అమరావతి అని పేరు పెట్టారు. ఇక రైతులను ఒప్పించి పంట భూములను వారి నుంచి తీసుకునేందుకు నాటి ప్రభుత్వం మహాయజ్ఞమే చేసిందని చెప్పాలి. రాజధాని అమరావతికి శంకుస్థాపన జరిగి. నిర్మాణాలు ఊపందుకున్నాయి. ఇంతలో 2019 ఎన్నికలు రానే వచ్చాయి. ఈ ఎన్నికల్లో రాష్ట్ర ఓటరు వైసీపీకి పట్టం కట్టాడు. దీంతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా పాలన పగ్గాలు చేపట్టారు.అనంతరం రాష్ట్రానికి మూడు రాజధానులంటూ ప్రకటన చేశారు. దీంతో రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఆందోళన బాట పట్టారు. నాటి నుంచి వారు చేపట్టిన ఆందోళనలు, నిరసనలు, పాదయాత్రలు చేసినా.. వైసీపీ ప్రభుత్వ పెద్దల మనస్సు మాత్రం కరగలేదు. మళ్లీ 2024లో ఎన్నికలు రానే వచ్చాయి. దీంతో కూమిటికి ఓటరు పట్టం కట్టారు. దాంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో అమరావతికి పూర్వ వైభవం రానే వచ్చింది. రాజధానిలో నిర్మాణాలే కాదు.. ఆంధ్ర రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం సైతం ఊపందుకుంది. ఇక రాజధాని అమరావతి ప్రాంతంలో భూ కేటాయింపులపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ.. శుక్రవారం సమావేశమైంది. అందులోభాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

## డ్రోన్ అస్త్రంతో భయం.. భయం

**అనంతపురం :** అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి పోలీసులు డ్రోన్‌లను అస్త్రంగా వినియోగిస్తున్నారు. ముఖ్యంగా పట్టణాలు, నగరాల శివారు ప్రాంతాలపై ఫోకస్ పెట్టారు. తాజాగా అనంతపుం శివారులో పోలీస్ డ్రోన్లను చూసి పేకాటరాయుళ్లు పరుగులు పెట్టారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.అనంతపురం జిల్లా కేంద్రం శివారు ప్రాంతాల్లో అసాంఘీక కార్యకలాపాలు పెరిగిపోయాయి. బ్లేడ్ బ్యాచ్..గంజాయి గ్యాంగ్.. తాగుబోతులు ముఠా.. ఇలా ఎవరైనా సరే.. ఇకపై బహిరంగ ప్రదేశాల్లో ఓవరాక్షన్ చేస్తే కుదరదు. పోలీసులు.. డ్రోన్లతో మీ వైపు దూసుకువస్తున్నారు. అక్కడ తప్పించుకున్నా.. విజువల్స్ సాయంతో మిమ్మల్ని పసిగట్టి ఇంటికి వచ్చి మరీ తోలు తీస్తారు.డ్రోన్లతో తాగుబోతులకు, పేకాట రాయుళ్లకు దడ పుట్టిస్తున్నారు పోలీసులు. బహిరంగంగా లిక్కర్ లాగిస్తున్న వారిని హడలెత్తిస్తున్నారు. పేకాట దందాలకు చెక్ పెడుతున్నారు. అనంతపురం శివారు ప్రాంతాల్లో ఆకతాయుల ఆట కట్టించేందుకు డ్రోన్లు వినియోగిస్తున్నారు పోలీసులు.పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో తాగేస్తున్న మందుబాబులకు దడ పుట్టిస్తున్నారు. గంజాయి మత్తులో జోగుతున్న వ్యక్తుల భరతం పడుతున్నారు. తాజాగా ఆకాశంలో నుంచి ఒక్కసారిగా దూసుకువచ్చిన డ్రోన్లను చూసి తాగుబోతులు, పేకాటరాయుళ్లు పరుగులు పెట్టారు. శివారు కాలనీల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న.. నిందితులపై నాలుగు కేసులు నమోదు చేశారు. నేరాల నియంత్రణకు డ్రోన్ల సాయం తీసుకుంటున్నారు ఏపీ పోలీసులు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతున్నారు. మున్ముందు వణుకుపుట్టించేలా యాక్షన్ ఉంటుందంటున్నారు పోలీసులు.నిర్మానుష్య ప్రదేశాల్లో మద్యం సేవించడం, పేకాట ఆడటం వంటివి చేస్తున్నారు. వీటిపై పోలీసులు నిఘా పెట్టారు. శివారు ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా పోలీసుల నిఘా ఉంచారు. తాజాగా.. పోలీసుల డ్రోన్లను చూసి.. మందు బాబులు, పేకాటరాయుళ్లు పరుగులు పెట్టారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై నాలుగు కేసులు నమోదు చేశారు.కేవలం అనంతపురం జిల్లాలోనే కాదు ఇతర జిల్లాల్లోనూ పోలీసులు డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఇటీవల అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం సొలభం పంచాయతీ దేగలరాయి ప్రాంతంలో.. గంజాయి సాగు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే రంగంలోకి దిగిన జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్.. సిబ్బందితో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లి తనిఖీ చేశారు. డ్రోన్‌ను ఆకాశంలోకి ఎగరవేసి గంజాయిని సాగు చేస్తున్నట్లు గుర్తించారు.

## స్వర్ణాంధ్ర విజన్-2047

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం ఉంచిన సంగతి తెలిసిందే. నీతి ఆయోగ్‌తో పాటు పలు ప్రతిష్టాత్మక సంస్థల భాగస్వామ్యంతో ఈ విజన్ డాక్యుమెంట్‌ను ప్రభుత్వం రూపొందిస్తోంది. ఇప్పటికే వివిధ ఏజెన్సీలు, పలువురు నిపుణులు, మేధావులతోపాటు 17 లక్షల మంది నుంచి విజన్ డాక్యుమెంట్‌పై సూచనలు, సలహాలను ఈ ప్రభుత్వం తీసుకుంది. అందరి అభిప్రాయాలు, ఆలోచనలను పరిశీలించిన ప్రభుత్వం వాటిని పరిగణలోకి తీసుకుంది. మరికొద్ది రోజుల్లో ఈ విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేయనుంది. స్వర్ణాంధ్ర విజన్ – 2047ను డిసెంబర్ 12వ తేదీన విద్యార్థులు, సామాన్య ప్రజల సమక్షంలో ఈ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. అలాగే ఈ విజన్‌కు సంబంధించి ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు 10 సూత్రాలను ప్రకటించిన విషయం విధితమే. పేదరికం లేని సమాజం, ఉపాధి కల్పన, నైపుణ్యం– మానవవనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయంలో సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు – బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్... అనే ప్రధాన సూత్రాలు, లక్ష్యాల సాధన కోసం ఈ విజన్ డాక్యుమెంట్‌ను చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రూపొందిస్తుంది.

ఈ లక్ష్యాలను సాధించేందుకు అనుసరించాల్సిన ప్రణాళికలను ఈ విజన్ డాక్యుమెంట్‌లో స్పష్టంగా ప్రభుత్వం పొందుపరిచింది. రాష్ట్రంతో పాటు జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి వరకు అభివృద్ధి కోసం ఈ విజన్ డాక్యుమెంట్‌లను ప్రభుత్వం సిద్ధం చేస్తుంది.

మొత్తం 23 జిల్లాలతో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్.. రాష్ట్ర విభజన కారణంగా 13 జిల్లాలకు పరిమితమై పోయింది. రాజధాని హైదరాబాద్ తెలంగాణకు వెళ్లిపోయింది. దీంతో ఏపీకి రాజధాని లేకుండా పోయింది. అంతే కాదు పలు సంస్థలు సైతం హైదర్బాబాద్‌లోనే ఉండిపోయాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు జీవనోపాధి, యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. ఆ క్రమంలో విజన్ డాక్యుమెంట్ 2047కు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది

## ఏపీలో కూటమిపై వ్యతిరేకత మొదలైంది..

-మొదటిపేజీ తరువాయి



దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని విమర్శించే వారిపై తప్పుడు కేసులు పెడుతూ జైలుకు పంపుతున్నారని ఆరోపించారు. ఆరు నెలల్లోనే వైసీపీ పాలనను, కూటమి పాలనను ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని అన్నారు.

వైసీపీ పాలన అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలు చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటి నుంచే కార్యకర్తలకు అండగా ఉండేందుకు అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తానని వెల్లడించారు. సంక్రాంతి తరువాత ప్రతి బుధ, గురువారాల్లో జిల్లాల్లోనే ఉంటానని ప్రకటించారు. ప్రజలను ప్రలోభాలకు గురిచేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబుకు రాబోయే ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఫీజులు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. రాజకీయ పార్టీలకు కష్టాలు రావడం సహజమేనని వాటిని ధైర్యంగా ఎదుర్కొవాలని సూచించారు. ప్రజల్లో వైసీపీపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచుకునేలా నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని కోరారు.

**వైఎస్ జగన్ సంచలన నిర్ణయం.. ప్రతి బుధ, గురువారాలు కార్యకర్తలతో భేటీ!**

వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. గత ఎన్నికల్లో ఘోర పరాజయం కావడంతో పార్టీ బలపేతంపై ఫోకస్ చేసిన ఆయన.. క్షేత్రస్థాయిలో అన్ని జిల్లాలను పర్యటించాలని నిర్ణయించుకున్నారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కృష్ణా జిల్లా నేతలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ భేటీలోనే జిల్లాల పర్యటనపై తన నిర్ణయాన్ని ప్రకటించారు. సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ప్రతి బుధ, గురువారాలు జగన్ కార్యకర్తలతోనే గడపనున్నారు. ఆ సమయంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నారు. ఇందుకోసం రోజుకు 3 నుంచి 4 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించే అవకాశం ఉంది. అలాగే ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోనూ జగన్ సమీక్షలు నిర్వహించనున్నారు.

## దూకుడు పెంచిన సిట్...

**తిరుమల :** తీవ్ర దుమారం లేపిన తిరుమల లడ్డూ ఇష్యూపై స్పెషల్ సిట్ దర్యాప్తు స్టార్ చేస్తోంది. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలపై సోదాలు కంటిన్యూ అవుతున్నాయి. పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు రంగంలోకి దిగారు అధికారులు. సిట్ కోసం తిరుపతి భూదేవి కాంప్లెక్స్ లో తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేశారు.సిట్ అధికారులు నాలుగు టీమ్లుగా ఏర్పడి విచారణ చేస్తున్నారు. నెయ్యి సప్లై చేసిన ఏఆర్డెయిరీ ఫుడ్స్ను సిట్ సభ్యులు పరిశీలించనున్నారు. అలాగే తిరుమలలో లడ్డూ పోటు, లడ్డూ సెంటర్ల పరిశీలనతో పాటు..లడ్డూ తయారుచేసే వారిని కూడా ప్రశ్నించే అవకాశం ఉందంటున్నారు. పూర్తి విచారణ తర్వాత సీబీఐ డైరెక్టర్కు సిట్బృందం రిపోర్ట్ ఇవ్వనుంది.తిరుమల లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో కల్తీ జరిగినట్లు ఔఆఆః రిపోర్ట్లో బయటపడిన అంశంపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ దర్యాప్తు చేస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నుంచి ఇద్దరు అధికారులతో పాటు రాష్ట్రం నుంచి ఇద్దరు, ఎఫ్ఎస్–ఎస్ఏఐ నుంచి మరో అధికారి ప్రత్యేక బృందంలో నియమితులయ్యారు.టీమ్‌లో మొత్తం నలుగురు డీఎస్పీలుండగా వారిలో ముగ్గురి ఆధ్వర్యంలో సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడ్డారు. ఒక టీమ్ వైష్ణవి డెయిరీకి, మరో టీమ్ తమిళనాడులోని దిండుగల్కు చెందిన ఏఆర్డెయిరీకి, ఇంకోటి చెన్నైలోని ఎస్ఎంఎస్ల్యాబ్ కు వెళ్లాయి. టీటీడీకి కల్తీ నెయ్యి సప్లై చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏఆర్డెయిరీ..తాము పంపిన నెయ్యి నాణ్యమైనదిగా చెప్తూ నాటూ ల్యాబ్ సర్టిఫికెట్ను సమర్పించడంతో సిట్ బృందం దానిపై దృష్టి పెట్టింది.ఏఆర్డెయిరీ నెయ్యి నాణ్యతపై ఆ ల్యాబ్‌ఇచ్చిన సర్టిఫికెట్నిజమా.? కాదా.? నెయ్యి నాణ్యతను ఎలా సర్టిఫై చేశారు.? ల్యాబ్లో క్వాలిటీ చెకింగ్ ఎక్స్పర్ట్స్ ఉన్నారా.? లేదా.? అని ఆరా తీస్తున్నారట. ఏఆర్డెయిరీ నెయ్యి నాణ్యతను పరీక్షించి, క్వాలిటీ సర్టిఫికెట్‌ఇచ్చిన ఎక్స్పర్ట్స్ వివరాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. సిట్కీలక అధికారులు ఎంట్రీ ఇచ్చాక దర్యాప్తు మరింత లోతుగా జరిగే అవకాశం ఉందంటున్నారు.వైష్ణవి డెయిరీ, ఏఆర్ డెయిరీలో తనిఖీలు చేపట్టాయి సిట్ టీమ్స్. ఈ రెండు డెయిరీల కెపాసిటీపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఆ డెయిరీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి.? వాటికి ఎన్ని చిల్లింగ్ సెంటర్లు ఉన్నాయి.? వాటి నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం ఎంత.? పాలు ఎక్కడి నుంచి సేకరిస్తున్నారనే దానిపై వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. టీటీడీకి ఈ డెయిరీలే స్వయంగా నెయ్యి తయారు చేసి సరఫరా చేస్తున్నాయా లేక ఇతర డెయిరీల నుంచి సేకరించి పంపుతున్నాయా? అనే కోణాల్లో దర్యాప్తు జరుగుతోందట. రెండు డెయిరీల రికార్డులు పరిశీలించి పలు డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.స్పెషల్ సిట్ దర్యాప్తుతో మళ్లీ హడావుడి కనిపిస్తోంది. ఏపీ ప్రభుత్వం వేసిన సిట్ మీద ఆరోపణలు రావడం..అంతలోనే సుప్రీంకోర్టులో విచారణ జరగడంతో..స్పెషల్ సిట్ ఫామ్ అయింది. అయితే కల్తీ వ్యవహారం విషయంలో స్పెషల్ సిట్ అధికారులు ఏం తేలుస్తారానేది ఇంట్రెస్టింగ్గా మారింది. తీవ్ర దుమారం లేపి సుప్రీంకోర్టు తీర్పు తర్వాత సైలెంట్ అయిపోయిన ఈ ఇష్యూ మళ్లీ స్పెషల్ సిట్ రిపోర్టుతో హాట్ టాపిక్ అయ్యే అవకాశం ఉంది.రాజకీయ అంశాలతో ముడిపడి ఉన్న వివాదం కావడంతో స్పెషల్ సిట్ దర్యాప్తు అటు టీటీడీ అధికారుల్లోనూ..ఇటు పొలిటికల్గానూ చర్చనీయాంశం అవుతోంది. అయితే ప్రత్యేక దర్యాప్తు అధికారులు మాత్రం హడావుడి లేకుండా తమ పని తాము చేసుకుంటూ పోతున్నట్లు తెలుస్తోంది. ఇంకా సిట్ టీమ్లో ఉన్నతస్థాయి అధికారులు రంగంలోకి దిగలేదని..ఆ తర్వాత వరుస పెట్టి విచారణలు ఉంటాయంటున్నారు. పూర్తిస్థాయి దర్యాప్తు స్టార్ట్ అయితే ఎవరెవరిని విచారిస్తారనేది ఉత్కంఠ రేపుతోంది.



# లాప్‌టాప్‌లు చోరీ

## గంటల వ్యవధిలోనే పట్టుకున్న పోలీసులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)

నంద్యాల జిల్లా కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఒంగోలులోని క్విజ్ కాలేజీ నందు బీటెక్ సెకండియర్ చదువుతూ మంగమూరు రోడ్ నందు సుందర్ నగర్‌లో (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# చిన్న చెరువు ఆక్రమణలను వెలికితీస్తాం



- ఆక్రమణదారులు ఊసలు లెక్కపెట్టాల్సిందే
- గత ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేసింది
- త్వరలోనే పొదిలి పెద్ద చెరువుకు సాగర్ నీటిని చేరవేస్తాం
- అభివృద్ధే తమ అజెండా
- సర్పంచ్‌లు దుష్ప్రచారం మానుకోవాలి
- గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన పైనే తొలి ప్రాధాన్యం
- గత ప్రభుత్వంలో సర్పంచ్‌లకు పైసా లేదు
- మీడియా సమావేశంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 29)

పొదిలి పట్టణంలోని చిన్న చెరువు ఆక్రమణలను వెలికితీసి కబ్జా చేసిన వారు ఎంతటి వారైనే సరే జైల్లో ఊసలు లెక్క పెట్టాల్సిందేనని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన పట్టణంలోని హైదరాబాద్ రెస్టారెంట్‌కు ఎదురుగా గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు పటిష్టంగా ఉందని, ల్యాండ్ గ్రాబర్లకు శిక్ష పడక తప్పదన్నారు. అధికారులు చిన్న చెరువు ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి చెరువును రక్షించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదున్నర నెలల్లో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు పడుతున్న కష్టం మరువలేమన్నారు. అను నిత్యం ప్రజలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు కదులుతున్నారన్నారు. గడిచిన ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందన్నారు. నాడు సర్పంచ్‌లకు పైసా కూడా ఇవ్వని వైసీపీ ప్రభుత్వం. నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి పంచాయతీలను బలోపేతం చేయాలనే తలంపుతో గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసిందన్నారు. కాని వైసీపీ సర్పంచ్‌లు నిధులు తమకు కావాలంటూ అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు. తాను ఎక్కడా సర్పంచ్‌లకు నిధులు ఇవ్వద్దొని అధికారులు సూచించలేదన్నారు. సర్పంచ్‌లు తొలి ప్రాధాన్యతగా గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని, డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్, బోర్లు రిపేరు చేయించాలని, వీధి లైట్లు వేసి, రహదారుల్లో వున్న ముళ్ళ కంపలను తొలగించాలని తదితర వాటి పై దృష్టి సారించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సూచించామన్నారు. ఆ తరువాత నిధులు మిగిలినట్లైతే గ్రామానికి అవసరమైన రోడ్లను వేసుకోవాలని సూచించామన్నారు. కానీ వైసీపీ సర్పంచ్‌లు కొందరు తన పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. పనులు చేయము నిధులు కావాలంటే మాత్రం సహించేది లేదన్నారు. సర్పంచ్‌ల నిధులు తామెప్పుడూ లాక్కోలేదని, మీ వైసీపీ ప్రభుత్వంలోనే సర్పంచ్‌లకు పైసా కూడా ఇవ్వలేదని విషయాన్ని గ్రహించాలని సూచించారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామన్నారు. అదే విధంగా ఎన్నికల హామీగా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్‌దారులకు అధికారం చేపట్టిన మొదటి నెల నుంచే రూ.4 వేలు పెన్షన్ ఒకటో తేదీనే అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా తాము పెన్షన్‌దారులను మోసం చేయలేదన్నారు. తమ ప్రభుత్వంలో ఏ వర్గాన్ని కూడా పక్కన పెట్టకుండా సమపాళ్ళలో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నామన్నారు. ఐదున్నర నెలల్లోనే 150 మంచి పనులు చేశామన్నారు. 93 శాతం స్ట్రైక్ రేటుతో తమకు ప్రభుత్వాన్ని అందించిన ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. అతి తక్కువ కాలంలోనే ఎన్నో పరిశ్రమలను తీసుకొస్తున్నామన్నారు. పొదిలి మండల అభివృద్ధికి అధికారులు, టీడీపీ ప్రతినిధులు సమన్వయంతో పని చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిన వారికి తమ ప్రభుత్వంలో న్యాయం చేయాలని అధికారులకు సూచించామన్నారు. మంజూరు కాకుండానే పొదిలి పెద్ద చెరువుకు నీటిని అందించాలని కాంట్రాక్టర్ చేత గత ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చు చేయించిందన్నారు. కానీ తాము ఆ విధంగా కాకుండా సదరు కాంట్రాక్టర్ చేసిన పనులు కనపడతున్నందున ఆ నిధులను ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు (తరువాయి 4లో...)

# వి2 స్పా సెంటర్ పై పోలీసుల మెరుపు దాడి

## నిర్వాహకుడి అరెస్టు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)

ఒంగోలు వన్ టౌన్ పోలీస్ వారికి వచ్చిన ఫిర్యాదుతో పట్టణంలోని కొన్ని స్పా సెంటర్‌లలో ఇల్లి లీగల్ యాక్టివేట్‌లు జరుగుతున్నాయని సమాచారం అందింది. పోలీసులకు అందిన సమాచారం మేరకు పట్టణ సిఐ వై నాగరాజు తన సిబ్బందితో కలిసి పార్వతమ్మ గుడి సమీపంలో గల వి2 స్పా సెంటర్ పై ఆకస్మిక దాడి చేశారు. ఈ సందర్భంగా స్పా సెంటర్‌ను పరిశీలించగా ఒక లేడీ ఒక పురుషుడికి మసాజ్ చేస్తుంది. దీంతో వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం స్పా సెంటర్‌ను తనిఖీ చేయగా స్పా సెంటర్‌లో కొన్ని గంజాయి ప్యాకెట్‌లు, కండోమ్ ప్యాకెట్స్ దొరికినట్లు సీఐ తెలిపారు. ఇంతకుముందు కూడా ఈ స్పా సెంటర్ పై తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. స్పా సెంటర్ నడుపుతున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్టు సీఐ నాగరాజు తెలిపారు.



# వైసీపీ పాలన అంతా అప్పుల కుప్పే

- నేడు రాష్ట్రం ఆదాయం వైపు అడుగులు వేస్తోంది
- రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం
- మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ప్రజల నుండి వినతుల స్వీకరణ..!
- తక్షణ పరిష్కారం దిశగా అధికారులకు ఆదేశాలు..!
- గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులు దుర్వినియోగం.
- రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లు నిరంతరం కృషి చేస్తున్నారు.
- అనేక పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నాయి.
- సంపద సృష్టించడం వైసీపీ నేతలకు తెలియదు.. అప్పులు చేయడం తప్ప
- చంద్రబాబు పాలనలో నాలుగు నెలల్లోనే 60 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.
- రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 29)

గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. శుక్రవారం కొరిశపాడు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావేదిక కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పంచాయతీకి కేటాయించిన నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. కూటమి ప్రభుత్వంలో అటువంటివి జరగవని ఆయన తెలియజేశారు. ప్రతి రూపాయి పంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

**గ్రామాల్లో తాగునీటి పారిశుద్ధ్య పనులు చేపట్టాలి :** కొరిశపాడు మండల పరిధిలోని గ్రామాల్లో తాగునీటి, పారిశుద్ధ్య పనులను పూర్తి చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. పంచాయతీ నిధులను వినియోగించి గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి నెల గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు క్రమం తప్పకుండా చెల్లించాలని, వారి జీవనాధారంకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏనాడైనా ఒక్క పారిశ్రామిక వేత్తతో మాట్లాడారా? ఏనాడైనా సెక్రటేరియేట్ కు వచ్చారా? పెట్టుబడులు, ఆదాయం, అప్పుల గురించి జగన్ రెడ్డి (తరువాయి 4లో...)

# వైసీపీ పాలన అంతా అప్పుల కుప్పే

మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. చంద్రబాబు కృషితో గ్రాద్రెజ్ సంస్థ రాష్ట్రంలో రూ. 3000 కోట్ల పెట్టుబడి పెట్టబోతుందన్నారు. హెచ్‌సీఎల్ కంపెనీ తన ఉద్యోగస్తులను 15 వేలకు పెంచుతోంది. వీటితో పాటు అనేక పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తితో ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ సమస్య తగ్గుముఖం పడుతుంది. అలాగే రాష్ట్ర ఆదాయం పెరుగుతోంది. సంపద సృష్టించడం ఒక కళ. అది వైసీపీ నేతలకు తెలియదు. అటువంటి ప్రయత్నం కూడా వైసీపీ నేతలు ఏనాడు చేయలేదు. అప్పులు తెచ్చి మేనేజ్ చేయడం తప్ప. చివరకు మద్యం, ప్రభుత్వ కార్యాలయాలను కూడా తాకట్టు పెట్టారు. అబద్ధాలు చెప్పడంలో వైసీపీ నేతలకంటే ఘనులు ఎవరూ లేరు. జగన్ రెడ్డి అధికారం చేపట్టిన మొదటి ఐదు నెలల్లో చేసిన పని రూ. 250 పింఛన్ పెంచడం, ఆటో డ్రైవర్లకు రూ. 10 వేలు ఇవ్వడం అంతే. అధికారంలో ఉంటే ఒకలా అధికారం పోతే మరోలా వ్యవహరించడం వైసీపీ నేతలకు వెన్నతో పెట్టిన విద్య. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే చెప్పినట్లు రూ. 1000 పింఛన్ పెంచి అందించాం, అన్న క్యాంటీన్‌లు పెట్టాం, దీపం-2 కింది గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు ఇవ్వకుండా జగన్ రెడ్డి మోసం చేస్తే మేము చెల్లించాం. మేము చెప్పిన విధంగానే అన్ని ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వస్తున్నాం. మీలా మోసం చేయడంలేదు. చెప్పినట్లే తల్లికి



వందనం కూడా ఇస్తాం. మీరు అమ్మఒడి ఎన్నిరోజులకు ఇచ్చారు. అధికారం చేపట్టిన 8 నెలల తరువాత ఇచ్చారు. రైతులకు దక్కాల్సిన లబ్ధిని సకాలంలో ఇవ్వకుండా వారిని కూడా మోసగించారు. 2023-24లో జగన్ ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజురియంబర్స్ మెంట్ బాకీ రూ. 3,400 కోట్లు ఉంది, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన పీఎఫ్ మెడికల్ రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించలేదు అది అప్పుకాదా? ఆరోగ్యశ్రీకి చెల్లించాల్సి డబ్బులు చెల్లించకుండా వెళ్లారు అది అప్పుకాదా? పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులు, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన నిధులు, నాన్ గ్యారెంటీ రుణాలు, వివిధ కార్పొరేషన్ ల ద్వారా ఏపీఎస్ఎఫ్సీలో డిపాజిట్లు చేయించి డబ్బులు తీసుకుని వాడేశారు ఇవన్నీ అప్పులు కాదా?. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుండి కూడా రూ.450 కోట్లు తీసుకుని వాడేశారు. ఉన్నత విద్యామండలి, ఇంటర్ మీడియట్ బోర్డు, నన్నయ్య యూనివర్శిటీ, ఆంధ్ర యూనివర్శిటీ, జేఎన్టీయూ కాకినాడ అని దేన్ని వదలకుండా ఏపీఎస్ఎఫ్సీలో డిపాజిట్ చేయించి పిల్లలు కట్టిన ఫీజులను కూడా వాడేశారు. ఇవన్నీ అప్పులు కాదా జగన్ రెడ్డి? ఎప్పటికైనా ప్రభుత్వం ఈ డబ్బులు తిరిగి చెల్లించాలి కదా? చివరికి డ్వాక్రా మహిళలు దాచుకున్న డబ్బులను కూడా వాడుకున్నారే ఎవరికి చెబుతున్నారు మళ్లీ సిగ్గులేకుండా? మద్యం బాండ్లు, ఏపీ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, సివిల్ సప్లై కార్పొరేషన్, జన్కో, ట్రాన్స్ కో పీఎఫ్ లు, నాబార్డ్‌లో లోన్లు... దేన్ని వదలకుండా అప్పులు చేసి మళ్లీ అప్పులు చేయలేందంటూ మేము సుద్దపూసలమంటే జనాలు ఎలా నమ్ముతారు? మీకు సంపాదించడం తెలియదు. నాలుగు నెలల్లోనే అప్పులను తగ్గించి రాష్ట్రంలో ఆదాయం పెంచేందుకు కేంద్ర సహకారంతో కూటమిని నేతలు సర్వశక్తులా ప్రయత్నించి.. రాష్ట్రంలో ఆదాయాన్ని పెంచుతున్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. మళ్లీ నేడు మీ అబద్ధాలతో మంచి జరుగుతున్న రాష్ట్రంలో విషం చిమ్ముతున్నారని మంత్రి గొట్టిపాటి ధ్వజమెత్తారు.

# చిన్న చెరువు ఆక్రమణలను వెలికితీస్తాం



అందించాలని ఉన్నతాధికారులకు సూచించామన్నారు. నిధుల మంజూరు కోసం తాను ప్రయత్నిస్తున్నానని త్వరలోనే నిధుల మంజూరు జరుగుతుందన్నారు. తానే పొదిలి పెద్ద చెరువుకు సాగర్ జలాలు తీసుకువస్తానని పునరుద్ఘాటించారు. ప్రజలను ప్రలోభాలకు గురి చేయడం వల్లనే గడిచిన ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. బేస్తవారిపేట, ఒంగోలు నేషనల్ హైవే లైన్ త్వరలోనే మంజూరు అవుతుందని, పొదిలికి బైపాస్ తప్పనిసరిగా ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మీగుడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, కొనకనమిట్ల మండల పార్టీ మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లాప్‌టాప్‌లు చోరీ

ఉన్న పవిత్ర హాస్టల్లో ఉంటూ చదువుకుండగా గురువారం ఉదయం వారి లాప్టాప్స్ రూమ్‌లో పెట్టి కాలేజీకి వెళ్లారు. తిరిగి కాలేజీ నుంచి వచ్చి చూడగా ముగ్గురు విద్యార్థుల మూడు లాప్టాప్స్ కనిపించలేదని గుర్తు తెలియని దొంగలు దొంగలించికెళ్లారని శుక్రవారం స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇచ్చారు. ఎస్పీ ఉత్తర్వులు మేరకు వెంటనే కేసు నమోదు చేసి సిఐ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐలు శ్రీను, కృష్ణ పావని, సిబ్బందితో కలిసి సీసీ కెమెరాలు పరిశీలించి గంటల వ్యవధిలోనే ముద్దాయిని గుర్తించారు. ముద్దాయి వద్ద నుంచి మూడు ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా బాధితులు ప్రకాశం జిల్లా ఎస్పీకి, తాలూకా పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ముద్దాయి పొదిలికి చెందిన బర్నబాస్. ఇతను ఒంగోలులోనే ఒక రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు గుమస్తాగా పనిచేస్తున్నాడు. అదే హాస్టల్లో ఉంటున్నాడు.

# పుణ్యక్షేత్రంకు ఆర్టీసీ బస్సు వేయండి

## సురేష్‌రెడ్డికి వినతి పత్రం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 29)**

నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర్ల స్వామి వారి దేవస్థానంకు పోవాలంటే బస్సు సౌకర్యం లేక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, సీనియర్ జర్నలిస్ట్ జయప్రతాప్ రెడ్డి శుక్రవారం నెల్లూరులో ఆర్ టిసి చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డికి ఒక వినతిపత్రం అందజేశారు.



# వైసీపీ కార్యకర్తకు దద్దాల ఆర్థిక సాయం

## వైసీపీ కార్యకర్త కుడారి నారాయణను పరామర్శ

## రూ.20,000 ఆర్థిక సహాయం చేసిన వైసీపీ ఇంచార్జి దద్దాల

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 29)**

ఇటీవల ప్రమాదంలో గాయపడిన హనుమంతునిపాడు మండలం కిష్టంపల్లి పంచాయతీ తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త కుడారి నారాయణను పరామర్శించి కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ రూ.20వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షులు సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, సీనియర్ నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, ఎస్సీ నాయకులు కస్తాల బాలాజీ, సర్పంచ్ ఉడుముల వెంకటరెడ్డి, కే వెంకటయ్య,రుద్రపాటి రాజు, ఉడుముల లక్ష్మీ నారాయణరెడ్డి, తెలుకుంట లక్ష్మీ నారాయణ,గంపకోట్టు సుబ్బారావు, నాగార్జునరెడ్డి, మోహన్ రెడ్డి, సర్పంచ్ సైకం ఏడుకొండలురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# రాత్రిళ్లు పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో ఆశ్రయం పొందవచ్చు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)**

ప్రకాశం జిల్లా ఒంగోలు నగరపాలక సంస్థ, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, రిమ్స్‌లో నూతనంగా నిర్మించిన "పట్టణ నిరాశ్రయుల వసతి గృహం" ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఒంగోలు బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నిరాశ్రయుల వసతి గృహమును హాస్పిటల్ నందు ట్రీట్మెంట్ తీసుకుంటున్న పేషెంట్ తరుపు బంధువులు, రోడ్డు ప్రక్కన నివసించే, యాచకులు , రైల్వే స్టేషన్ , బస్టాండ్ నందు ఫుట్ పాతుల మీద, రోడ్డు డివైడర్ మీద, షాప్‌ల ముందు పడుకొనే నిరాశ్రయులు రాత్రిళ్లు,వసతి గృహం నందు బస చేయుటకు ఉపయోగించుకోవచ్చన్నారు. ఇక్కడ బెడ్స్, వాష్ రూమ్స్ , టాయ్లెటలు రిఫ్రెష్ అవ్వటానికి రాత్రిలో నిద్రించటానికి ప్రయోజనకరంగా ఉన్నాయి. స్త్రీ పురుషులకు వేరు వేరుగా సేద తీరుటకు వసతి కలదన్నారు. ఈ నిరాశ్రయుల వసతి గృహమును ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని నిరాశ్రయులైన ప్రజలు ఉపయోగించుకొనుట ద్వారా అవాంఛనియ, ప్రమాదకార సంఘటనల బారిన పడకుండా, చలి, వర్షం వంటి ప్రకృతి సంబంధించిన ఇబ్బందుల నుండి రక్షణ పొందాలని కోరారు.







# సూరెపల్లిలోని ఇంట్లో చోరీ



**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 29)**

కంభం మండలం సూరేపల్లి గ్రామంలో దొంగలు రెచ్చిపోయారు. గ్రామానికి చెందిన గాలేటి వెంకట్రావు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి చొరబడ్డ దొంగలు బీరువాని పగలగొట్టి అందులో ఉన్న నాలుగున్నర తులం బంగారం, 35వేల నగదును దోచుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇంటి యజమాని నిన్న రాత్రి మొహిద్దిన్ పురం గ్రామంకు వెళ్లి తిరిగి ఉదయం ఇంటికి వచ్చిన సమయంలో దొంగలు పడ్డారని గ్రహించి పోలీసులకు సమాచారం అందించినట్లుగా తెలిపారు.

# మెగా పేరెంట్స్ సమావేశాన్ని పండుగలా నిర్వహించాలి





**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 29)**

డిసెంబర్ 7న నిర్వహించనున్న మెగా పేరెంట్, టీచర్ సమావేశాన్ని పండుగ వాతావరణంలో, అంగరంగ వైభవంగా నిర్వహించాలని, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన.శశిధర్ కోరారు. పాఠశాలల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని,శుక్రవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంఈవోలకు, ప్రధానోపాధ్యాయులకు పేరెంట్ టీచర్ మీటింగ్ గురించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు బి మాల్యాద్రి, టి.శ్రీనివాసులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ పద్మావతి, సిఆర్పిలు, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)**



మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిశంబర్4 బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విజయవాడ రూరల్ నున్న గ్రామం వికాస్ ఇంజనీరింగ్ కళాశాల రోడ్డు లోని మామిడి తోట నందు మాలల వన సమారాధన 3వ వార్షికోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు, ఉద్యోగ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొంటారన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొని మాలల వన సమారాధనను జయప్రదం చేయాలని, మాలయువసేన వ్యవస్థాపకులు, దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు , అంబేడ్కర్ ఆశయ సమాజ్ జాతీయ అధ్యక్షులు దండేల కృష్ణ విజ్ఞప్తి చేశారు.

# దామచర్ల సక్కుబాయమ్మ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)**

స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా రెడ్ రిబ్బన్ క్లబ్ , జంతు శాస్త్ర విభాగము ,జిల్లా ఎయిడ్స్ నివారణ , నియంత్రణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో "స్వయం రక్షణ :ఎయిడ్స్ నివారణ వ్యూహాలు "అనే అంశంపై పోస్టర్ ప్రదర్శన పోటీలు జరిగాయి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ . డి. కళ్యాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమం నందు వివిధ విభాగాలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు .విద్యార్థినులు వారి వారి ప్రతిభ ,సృజనాత్మకత మరియు ఆలోచన నైపుణ్యాలను అనుసరించి పోస్టర్లను తీర్చిదిద్దారు. విద్యార్థినులు పోస్టర్లను రంగులతో కళాత్మకంగా ప్రదర్శించారు. ఒక్కో విద్యార్థిని వారి సృజనాత్మకతను జోడించి ఎయిడ్స్ నివారణ వ్యూహాన్ని రంగురంగులతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని రెడ్ రిబ్బన్ క్లబ్ సమన్వయకర్త వివిఎస్ విద్యుల్లత, జంతు శాస్త్ర అధ్యాపకురాలు వి శ్రీలక్ష్మి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సిహెచ్ శ్రీనివాసరావు, జెకెసి జెయన్ సురేష్ కుమార్ నిర్వహించారు.

# గ్రామం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం





(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, నవంబర్ 29)

మండలంలోని గుడిపాటిపల్లి పంచాయతీ పరిధిలోని కట్టకిందపల్లిలో సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం ఆధ్వర్యంలో వార్డు సభ్యులు కటికల అశోక్ పర్యవేక్షణలో పంచాయతీ పరిధిలోని కట్ట కింద పల్లిలో కాలువల పూడికతీత రోడ్లకు ఇరువైపులా ఉన్న చిల్ల చెట్లను జెసిబి సహాయంతో క్లియరెన్స్ చేపించారు. ఈ సందర్భంగా గ్రామ పరిశుభ్రతలో భాగంగా రోడ్ల సుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలలో ఎలాంటి పిచ్చి మొక్కలు మొలవకుండా తగు జాగ్రత్తలు తీసుకొని గ్రామపంచాయతీ అభ్యున్నతికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అశోక్, గ్రామ నాయకులు గుంటక నరసింహారెడ్డి, ఓసూరి చిన్న నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, నవంబర్ 29)

భారత సేవా సమితి బేస్తవారిపేట వారి సౌజన్యంతో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం నందు అన్ని రకముల నొప్పులు, చర్మ వ్యాధులు చికిత్స చేశారు. ఉచితముగా మందులు అందజేయడమైనది. రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆయుశాఖ ఒంగోలు వారి అనుమతితో డాక్టర్ కనిగిరి శేఖర్ ఎండీ (ఆయుర్వేదం) ప్రభుత్వ వైద్యాధికారి, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల పిటికాయగుల్లలో ఉదయం గం10.30 నుండి మధ్యాహ్నం 2గంటల వరకు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం బేస్తవారిపేట నందు ఏర్పాటు చేశారు. ఈ శిబిరంనకు 120 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పి పవన్ కుమార్, చెక్క మాధవ కృష్ణారావు, బి పాండురంగారెడ్డి, కే రమణారెడ్డి, ఆకుల చక్రపాణి, జక్కా బాబు, రాజేశ్వరరావు, ఎస్ వెంకటేశ్వర్లు, పూనూరు గురువారెడ్డి, కే విజయభాస్కర్‌రెడ్డి, గోపిశెట్టి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# ఈవో అరవిందరెడ్డిని పరామర్శించిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 29)

పామూరు మేజర్ పంచాయతీ కార్యదర్శి జి.అరవింద రెడ్డి కాలికి స్వల్ప గాయమై విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా టిడిపి నాయకులు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు, గుత్తి మహేష్, షేక్ మస్తాన్, షేక్ సుభాని, వాయునేని రాఘవ లు ఆమెను పరామర్శించారు. త్వరగా కోలుకొని ఎప్పటిలాగే పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, డాక్టర్ ఆకుపాటి





(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 29)

కనిగిరి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల సుబ్బారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమం బెంగళూరులోని వైట్ ఫీల్డ్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరై సుబ్బారెడ్డి దంపతులకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బైరెడ్డి జయరామిరెడ్డి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# గుడ్, బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్థాలపై అవగాహన







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది శుక్రవారం పలు పాఠశాలు, కళాశాలల్లోని విద్యార్థులకు గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై, డయల్ 100, 112 సేవల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థినులకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం, స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసలపట్ల, చట్టాలపై, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరణ ఇచ్చారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం వంటి ఇతర సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపడం ద్వారా కొంతమేర నష్టపోయిన డబ్బును తిరిగి పొందచ్చని తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్య మరియు భవిష్యత్తు గురించి వివరించారు. వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఒకసారి డ్రగ్స్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, విద్యార్థులు క్రమ శిక్షణతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, రహదారులపై హెల్మెట్ మరియు సీటు బెల్ట్ ధరించడం, మైనర్ లు వాహనం నడపకూడదని, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి.విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు వారి సహాయం పొందాలంటే అటువంటి సమయంలో సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100, 112 కు కాల్ చేయడం ద్వారా సత్వర సహాయం అందుతుందని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌లో భారత్ నెట్ పథకం

## నిర్వహణ పై మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)

దేశం, ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా హై స్పీడ్ ఇంటర్నెట్ సేవకు సిద్ధంగా ఉన్న గ్రామాలు, గత ఇదు సంవత్సరాల్లో కేటాయించిన వాడిన నిధులు, లబ్దిదారులు, అన్ని గ్రామాలలో ఏర్పాటుపై చర్యలు, ప్రజల అవగాహనకు చేస్తున్న ప్రచార కార్యక్రమాలు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర సామాచార, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయక మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమాదానమిస్తూ గ్రామీణ, మారుమూల ప్రాంతాలలో సరసమైన ధరలకు హై స్పీడ్ ఇంటర్ నెట్ , బ్రాడ్ బాండ్ సదుపాయం అందించడం భారత్ నెట్ పథకం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. హై స్పీడ్ ఇంటర్నెట్ సేవకు సిద్దంగా వున్న గ్రామ పంచాయితీలు దేశం మొత్తంలో 2,14,283 వుండగా, ఆంధ్రప్రదేశ్‌లో 12,955 ఉన్నాయని, ప్రకాశం జిల్లాలో 718 వున్నాయని తెలిపారు. గత ఇదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 1,339.31 కోట్లు నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. ఈ పథకం క్రింద 24-10-2024 నాటికి దేశం మొత్తంలో 32,68,829 మంది లబ్ధి పొందగా, ఆంధ్రప్రదేశ్‌లో 93,216 లబ్ధి పొందారని మరియు ప్రకాశం జిల్లాలో 4,816 మంది లబ్ధి పొందారని తెలిపారు. ఏర్పాటు కాబడిన వాటిని బలోపేతం చేయుటకు మరియు మిగిలిన గ్రామాలలో ఏర్పాటు చేయుటకు ఉద్దేశించిన సవరించిన భారత్ నెట్ పథకాన్ని ప్రభుత్వం ఆమోదించినదని తెలిపారు. గ్రామీణ గృహాలకు బ్రాడ్ బాండ్ సదుపాయానికి నిధులు సమకూర్చేదానికి భారత్ నెట్ ఉద్యామి పథకం ప్రారంభించడం జరిగిందని, ప్రజల అవగాహన పెంపుకు, భారత్ నెట్ వినియోగంపై డిజిటల్ భారత్ నిధి, బి.ఎస్.యన్.యల్. అన్ని చర్యలు తీసుకుంటున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు.

# ఘనంగా ఉక్కు సత్యాగ్రహం సినిమా విడుదల



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 29)

జనం ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌లో జనం స్టార్ పల్నాడు ప్రాంతవాసి ప్రస్తుతం విశాఖ పట్నంలో స్థిరపడిన పి సత్యారెడ్డి స్వీయ దర్శకత్వంలో, నిర్మాతగా వ్యవహరిస్తూ హీరోగా నటించిన విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో తెరకెక్కిన ఉక్కు సత్యాగ్రహం సినిమా శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా 450 థియేటర్లకు పైగా ఘనంగా విడుదల అవుతూ మాచర్ల పట్టణంలో కూడా రిలీజ్ అయి సందడి చేసింది. ఉక్కు సత్యాగ్రహం సినిమాను ప్రజలు ఉత్సాహంగా తిలకించారు. సినిమాలో పాటల రచయితగా, రచన సహకారం అందించిన వేముల శ్రీనివాసరావు(శ్రీ వేముల) మాచర్ల పట్టణ వాసి కావటం విశేషం రిటైర్డ్ డి ఈ ఓ గాదే రామకృష్ణారావు, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి సినిమాను తిలకించి కాన్సెప్ట్ అద్భుతంగా ఉందని, పాటలు డైలాగ్స్ చాలా బాగున్నాయని తెలియజేసారు. సినిమా రచయిత వేముల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉక్కు సత్యాగ్రహం సినిమా చాలా బాగా వచ్చిందని తప్పకుండా కార్మికులు కర్షకులు రైతన్నలు విద్యార్థులు యువకులు ఆదరిస్తారని ఈ సినిమాలో 3 పాటలు రాసి, పాడి స్వయంగా నటించిన ప్రముఖ విప్లవ గేయ రచయిత గద్దర్ ఈ సినిమాకు ప్రాణం పోసారని వారికి ఇదే చివరి చిత్రమని సినిమా టీం తరఫున వారికి ఘన నివాళులర్పిస్తున్నామని తెలిపారు. పి సత్యారెడ్డి సినిమాకు నిర్మాతగా దర్శకునిగా హీరోగా పూర్తి న్యాయం చేశారని అన్నారు. రచయితగా తనకు అవకాశం కల్పించిన హీరో పి. సత్యారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. గాదే రామకృష్ణారావు మాట్లాడుతూ సత్యారెడ్డి మొదటినుంచి ప్రజల్లో చైతన్యం కలిగించే సినిమాలు తీస్తున్నారని అన్నారు. కుర్రి సాయి మార్కొండారెడ్డి మాట్లాడుతూ ఉక్కు సత్యాగ్రహం సినిమా ఆద్యంతం చాలా బాగుందని, తాను కూడా ఈ సినిమాలో లాయర్ పాత్ర చేయటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సత్యారెడ్డి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వాసి కావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మున్ముందు సత్యారెడ్డి ఎన్నో మంచి సినిమాలను ప్రజలకు అందించాలని, అలాగే మాచర్ల పట్టణవాసి వేముల శ్రీనివాసరావు (శ్రీ వేముల) కలం పేరుతో సినిమాలో రచయితగా స్థానం పొంది అద్భుతంగా పాటలు రచనా సహకారం అందించారని వారికి కూడా మంచి భవిష్యత్తు సినిమా రంగంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సినిమా చూసిన ప్రేక్షకుల కూడా సినిమా బాగుందని మంచి స్పందన వ్యక్తం చేశారు.

# విజయవంతంగా ప్రకృతి పరిరక్షణ

## అభ్యాయన్ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)

ప్రకృతి పరిరక్షణ అభ్యాయన్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. డిఆర్ఆర్ఎం స్కూల్, ఒంగోలు నందు మెడికల్ క్యాంప్, డ్రామా కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలు , స్కూల్ సిబ్బంది ఆయుర్వేద వైద్యాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలో, ఆయుర్వేదం యొక్క గొప్పతనాన్ని సెల్‌ఫోన్ ద్వారా వారి శరీర






ప్రకృతిని ఎలా నమోదు చేసుకోవాలో, ఆ వివరాలను సర్టిఫికెట్ ద్వారా ఎలా డౌన్లోడ్ చేయాలో తెలుసుకున్నారు. ఈ సమాచారాన్ని పిల్లల ద్వారా ప్రజలకు తెలిపారు. ప్రజలు వారి స్మార్ట్ సెల్ఫోన్లను తీసుకొని దగ్గరలో ఉన్న ఆయుర్వేద వైద్యశాలలకు వచ్చి వారి శరీర ప్రకృతిని తెలుసుకొని వారి సర్టిఫికెట్ పొందవలసిందిగా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమము వచ్చేనెల 24వ తేదీ వరకు ప్రతి ఆయుర్వేద వైద్యశాల నందు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పద్మజాతి, కార్యక్రమం నిర్వహించిన సీనియర్ వైద్యకారిణి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ భ్రమరాంబ, డాక్టర్ శకుంతల పాల్గొన్నారు. స్కూలు ప్రధాన అధ్యాపకులు డాక్టర్ వెంకట్రావు, వారి స్టాఫ్ ఈ కార్యక్రమంలో సహకరించి, పిల్లలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నగరంలో వీధి కుక్కలు స్వైర విహారం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)

దారిన పోయే వారి పై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. వీధి కుక్కల దాడిలో ప్రజలుతీవ్రంగా గాయపడుతున్నారు ప్రజలు వీధికుక్కలపై ఒంగోలు నగర పాలక సంస్థ అధికారులకి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదు. నగర పాలక సంస్థ అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుక్కల బెడద కూడా అధికం కావడంతో నివాసాల నుంచి బయటికి రావడానికి ప్రజలు భయపడుతున్నారు. ఏసీ కారులలో తిరిగే అధికారులకి కుక్కల బాధ ఏం తెలుస్తుంది అంటూ విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి వీధి కుక్కలపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.





# నేనున్నాను మీకు అండగా ఉంటాను

## కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణయాదవ్








**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 29)**

కనిగిరి నియోజకవర్గంలో వైసిపి కార్యకర్తలకు నేనున్నాను నేను అండగా ఉంటానంటూ కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ కార్యకర్తల్లో భరోసా నింపుతూ నిరంతరం ప్రజల్లో ఉంటూ సహాయం కోసం ఎదురు చూసే వారికి సహాయాన్ని అందిస్తూ ముందు సాగుతున్న తీరు ప్రతి ఒక్కరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అతిపిన్న వయసులో కనిగిరి నియోజకవర్గం పరిధిలోని హెచ్ఎంపాడు మండలం జెడ్పీటీసీగా ఎన్నిక కావడం అనంతరం 2024 సార్వత్రిక ఎన్నికలలో సామాజిక సమీకరణాలలో భాగంగా కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసీపీ పార్టీ తరపున పోటీ చేయడం స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం జరిగింది ఓడిపోయిన నైర్యస్యంలో ఉన్న కార్యకర్తలకు వెంటనే నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ కార్యకర్తలు నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి కార్యకర్తలకు ధైర్యాన్ని నింపాడు మనం నైతికంగా గెలిచామంటూ ఆయన చేసిన స్పీచ్ కార్యకర్తల్లో ఎనలేని ఉత్సాహాన్ని నాడు నింపింది అనంతరం ప్రతిరోజు నియోజకవర్గంలో నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను ఓవైపు కొనసాగిస్తూనే ఊరూరా పెళ్లిళ్లు, ఫంక్షన్లో, పాల్గొంటూ ఇబ్బందులలో ఉన్న వారికి భరోసా కల్పించడం వైద్య సహాయం కోసం ఎదురుచూస్తున్న పార్టీ శ్రేణులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ముందుకు సాగుతున్నారు వైయస్సార్ జయంతి వర్ధంతి వైయస్సార్ పార్టీ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నారు అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలలో నాయకులందరినీ కలుపుకొని పోవడంలో తన రాజకీయ చాణిక్యతను చాటుకుంటున్నారు అధికార పక్షం నుంచి ఎలాంటి ఒడుదురుకులు వచ్చినా ప్రతి ఒక్కరికి నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ నియోజకవర్గంలోని కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటున్న నేతగా వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ నియోజకవర్గ ప్రజల మన్ననలను పొందుతున్నారు. జగనన్న నేనున్నాను నేను విన్నాను అంటూ భరోసా ఇస్తే నారాయణ అన్న నేనున్నాను నేను మీకు అండగా ఉంటానంటూ నాడు అంటూ సగటు వైసీపీ కార్యకర్త అనుకుంటున్నారు.

# 16 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 29)**

ఆత్మకూరు నియోజకవర్గంలోని 16 మంది లబ్ధిదారులకు శుక్రవారం సీఎం సహాయనిధి చెక్కులను నెల్లూరు నగరంలోని క్యాంపు మంత్రి అనం రామనారాయణ రెడ్డి పంపిణీ చేశారు. మొత్తం 16 మందికి లబ్ధిదారులకు రు.28,90,916ల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదప్రజల సహాయం చేయడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహృదయంతో బాధితుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు ఉదారంగా మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలల్లోని ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు. ప్రభుత్వం అందించిన ఈ సహాయనిధి ద్వారా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సుమారు 16 మంది కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటాయన్న మంత్రి, ఆ కుటుంబాల తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచర్ల ఎస్కేబిఆర్ జూనియర్ కళాశాల

## విద్యార్థులకు బహుమతులు అందజేత

## ముఖ్య అతిథిగా హాజరై కమిషనర్ వేణుబాబు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 29)**

శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మాచర్ల ఎస్కేబిఆర్ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద రామకృష్ణ మిషను స్థాపించి 125 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా మాచర్ల పట్టణంలోని ప్రతి స్కూలు, ప్రతి కాలేజీలో భారత జాతికి నా హితవు అనే పుస్తకం ఆధారంగా విద్యార్థి, విద్యార్థులకు జాగృతి పోటీలు నిర్వహించినట్లు గోవింద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జాగృతి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు హాజరై మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే నైతిక ఆధ్యాత్మిక విలువలు పెంపొందించే విధంగా ప్రతి సంవత్సరం జాగృతి పోటీలు నిర్వహించడం చాలా ఆనందదాయకమన్నారు. ఈ విధంగా శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి గత 20 సంవత్సరాలు నుండి మాచర్ల పట్టణము , పరిసర గ్రామ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అందించటమే కాక విద్యార్థులలో విలువలు పెంచేందుకు ప్రయత్నించడం అభినందించదగ్గ విషయం అన్నారు. మాచర్ల పట్టణాన్ని స్వచ్ఛ మాచర్లగా చేయాలని దానికి విద్యార్థులు మీరే ముందుండి ప్రజలను నడిపించాలని పిలుపునిచ్చారు. శ్రీరామ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు గోవింద రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద కలలు కన్న నవభారత నిర్మాణం జరగాలంటే విద్యార్థిని, విద్యార్థులు విద్యార నుంచే క్రమశిక్షణ దేశభక్తి ముఖ్యంగా స్వామి వివేకానంద భావాలను అలవర్చుకొని మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు ఎస్ కే బి ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలయ్య మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి భవిష్యత్తులో ఈ పేద ప్రజల కోసం సమాజం కోసం త్యాగం చేయాలని సేవ చేయాలని పిలుపునిచ్చారు అనంతరం జాగితే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులు శ్రీనివాస్ చంద్రారావు, ఎస్ కే బి ఆర్ జూనియర్ కళాశాల లెక్చరర్ దుర్గ మేడం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 7న అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ సమావేశం

**- ఉత్సవ వాతావరణంలో నిర్వహించాలి - ఆ రోజు పాఠశాలలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలి**

**- తల్లిదండ్రులకు పాఠశాలలతో అనుబంధం పెరగాలి - జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 29)**

పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పాఠశాలల వైపు అడుగులు వేసేందుకు డిసెంబర్ 7న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను ఉత్సవ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల 7 న పెద్ద ఎత్తున నిర్వహించే తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశంనకు సంబంధించి జిల్లాలో నిర్వహించేందుకు ఏర్పాట్లు గురించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పాఠశాల నందు డిసెంబర్ 7న తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించాలన్నారు. అభ్యాసన వ్యవస్థలో తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాలు కూడా ముఖ్యమైన భాగమని, పిల్లలకు గల బలాలు, బలహీనతలపై చర్చించుకోవడానికి, తద్వారా వారి ఎదుగుదలకు ఎంతగానో సహాయపడుతాయన్నారు. అంతేగాక పాఠశాలల అవసరాలను తల్లిదండ్రుల దృష్టికోణంలో గుర్తించటానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని జనాభాలో దాదాపు ఐదవ వంతు మంది హాజరయ్యే ఈ సమావేశాలకు అందుకు తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని స్థాయిల్లోని ప్రజా ప్రతినిధులు వివిధ పాఠశాలలకు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ఇ ఓ పి ఆర్ డి లు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలను అందంగా అలంకరించాలన్నారు. ఇందుకు తగిన నిధులను అందజేస్తామన్నారు. ఆయా పాఠశాలల్లో చదివిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించి, వారి ఉపన్యాసాల ద్వారా పిల్లల్లో ప్రేరణ కలిగించే విధంగా చూడాలన్నారు. అలాగే తల్లిదండ్రుల్లోని మహిళలకు ముగ్గుల పోటీలు, పురుషులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించాలన్నారు. సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులను ఆహ్వానించడానికి పిల్లలతోనే ఆహ్వాన నోటీసులను తయారు చేయించాలని, ఇందుకు అవసరమైన కార్డులు, కలర్ పెన్సిళ్లు, స్కెచ్ పెన్సు తదితర వస్తువులను విద్యార్థులకు ముందుగానే అందజేయాలన్నారు. పిల్లలతో చేయించే ఈ ఆహ్వాన నోటీసు తయారీను జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఒకే రోజున, ఒకే సమయంలో నిర్వహిస్తే బాగుంటుందన్నారు.వసతి గృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలల పిల్లల తల్లిదండ్రులను ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆహ్వానించాలని సంక్షేమ అధికారులకు సూచించారు. దాంతోపాటు ఉపాధ్యాయులు సైతం మెసేజ్, ఫోన్ కాల్ ద్వారా ఆయా తల్లిదండ్రులను ఆహ్వానించాలన్నారు. వివిధ శాఖల అధికారులతో కూడిన కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి, ఆయా వివరాలను సంబంధిత వెబ్ సైట్‌లో నమోదు చేయాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కలెక్టరేట్లో సంబంధిత శాఖల సిబ్బందితో ఆరోజు ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు పనిచేసే విధంగా ప్రత్యేక కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు చేయాలన్నారు. మంత్రులు, శాసన సభ్యులు హాజరవుతారని కనుక ప్రతి మండల స్థాయి అధికారి, ఇతర అధికారులు పాఠశాల కమిటీలు ఆయా పాఠశాలల్లో జరిగే సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.ఆ రోజు పాఠశాలలో సహ పంక్తి భోజనం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జె. ఉదయభాస్కర్ రావు, డిఇవో ఆర్. బాలాజీ రావు , సమగ్రశిక్ష ఎపిసి ఉషారాణి, సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు, జడ్పి డిప్యూటీ సిఇఓ మోహన్ రావు, డి యం హెచ్ ఒ డా. పెంచలయ్య, ఐటిడిఏ పిఒ పరిమళ, బిసి వెల్ఫేర్ ఇంచార్జి అధికారి ప్రసూన, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ శాఖ సలహాదారులు

## ఎంఏ షరీఫ్‌ను కలిసిన పలువురు టీడీపీ ముస్లిం నేతలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)**

సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ శాఖ సలహాదారులు ఎంఏ షరీఫ్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని కలిసి వారికి శాలువా కప్పి పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. వారిలో షేక్ కపిల్ భాష రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు, షేక్ రఫీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైనార్టీ సెల్ షేక్ రసూల్ మొహమ్మద్ , ప్రకాశం జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మోమిన్, రాష్ట్ర అధికార ప్రతినిధి, ముస్లిం మైనార్టీ సెల్ ముల్ల షబ్బీర్ భాష, జిల్లా మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి... సర్పంచ్ , ఉప సర్పంచ్ రాజీనామా





**(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 29)**

పామూరు మండల పరిధిలోని ఇన్నిమెర్ల పంచాయతీలో వైయస్సార్సీపి సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, ఉపసర్పంచ్ బొమ్మన శ్రీనివాసులు ఇరువురు శుక్రవారం పార్టీని వీడినట్లు వెలుగు ప్రతినిధికి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిద్ధ మూర్తి లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలతో సమావేశమై తదుపరి కార్యచరణ కార్యకర్తల అభిష్టానం మేరకు నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

# దుర్గమల్లేశ్వరస్వామి ఆలయంలో కంది రవిశంకర్ పూజలు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)**

ఒంగోలులో పాపాకాలనీ 3వ డివిజన్‌లోని దుర్గమల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో కార్తీకమాసం వనభోజనాల సందర్భంగా రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ పూజలు నిర్వహించి, అభిషేకం చేసారు. అనంతరం స్వామి వార్ల ఆశీస్సులు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో కాసాని వాసు, వెంకట్రావు, కొటారి నాగేశ్వరావు, కొక్కిలిగడ్డ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గురజాల ఎమ్మెల్యే జగన్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుపాటి




(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 29)
చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ను బెంగళూరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ప్రకాశం జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ టీచర్స్ విధి విధానాలపై వెబ్ ఎక్స్ మీటింగ్

### మండల విద్యాశాఖ అధికారి 1 కె శివ నాగేశ్వరరావు




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 29)
మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి కె . శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ యొక్క మీటింగ్ లో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీ కోన శశిధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు డిసెంబర్ 7వ తేదీన అన్ని పాఠశాలలో నిర్వహించాల్సిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పండుగ వాతావరణంలో నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగేలాగా నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ నిర్వహణ విధివిధానాలను మరియు సూచనలను అందించి ఈ కార్యక్రమం రాష్ట్రమంతటా అన్ని పాఠశాలలలో విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి1 కె .శివ నాగేశ్వరావు, భీమవరం, చాకిచెర్ల, కరేడు, వీరేపల్లి మోడల్ స్కూల్, తదితర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాలలో మెనూ పాటించాలి

### ఎంఈవోలు మాల్యాద్రి, శ్రీనివాసులు




(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 29)
డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాలను మెనూ ప్రకారం నిర్వహించాలని ఎంఈవోలు మాల్యాద్రి, శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రంగరాజు ఎయిడెడ్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే డొక్కా.సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాలలో లోటుపాట్లకు ఆస్కారం లేకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.వంట తయారీ విధానంలో రుచి,నాణ్యత, పరిశుభ్రతలకు పెద్దపీట వేయాలంటూ నిర్వాహకులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిఆర్పిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల విషయంలో రాజకీయాలు చేస్తే దేవుడు కూడా క్షమించరు



వైసీపీ హయాంలో పనులను ప్యాకేజీలుగా మార్చి భోంచేశారు
ఇప్పుడు రైతుల పర్యవేక్షణలో పారదర్శకంగా పనులు జరుగుతుంటే
అడ్డగోలు మాటలతో అక్కసు వెళ్లగక్కుతున్నారు
ఐదేళ్ల తర్వాత కాలువలు బాగుపడుతుంటే అంత బాధ ఎందుకో
అప్పట్లో లస్కర్లకు జీతాలు ఇప్పించలేని వాళ్లు
ఇప్పుడు పారదర్శకంగా జరుగుతున్న పనులపై పిటీషన్లు పెట్టుకుంటూ గడిపేస్తున్నారు
సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 29)
సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సాగునీటి కాలువల్లో పూడికతీతకు సుమారు రూ.6 కోట్లకు పైగా నిధులతో 86 పనులు మంజూరు చేయించానని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఒక్కో పని రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉంటుందన్నారు. ప్రతి పనిని కూడా పెద్ద కాంట్రాక్టర్లు కాకుండా ఏ ఊరికి ఆ ఊరి రైతులు సొంతంగా పర్యవేక్షించి కాలువలను బాగుచేసుకున్నారు. సోషల్ మీడియాలో నిత్యం చిలకపలుకులు పలికే పెద్దమనిషి హయాంలో ఎన్నికలకు 4 నెలల ముందు రూ.30 కోట్ల విలువైన పనులను ఆరు ప్యాకేజీలుగా చూపారు. ఆ ప్యాకేజీల్లోని పనులను కూడా చేయకుండానే బిల్లులు చేసేసుకున్నారు. ఇప్పుడు రైతులు పారదర్శకంగా పనులు చేసుకుంటుంటే అక్కసుతో సిగ్గు, శరం లేకుండా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. నిత్యం విమర్శలు చేసే పెద్దమనిషి రాత్రి అన్నం తిని పడుకున్నాక అయినా గుండెలపై చేతులు వేసుకుని ఏం చేస్తున్నామని ఆలోచించుకోరా? వైసీపీ హయాంలో తాము దోపిడీకి పాల్పడితే, ఇప్పుడు టీడీపీ హయాంలో పక్కాగా రైతులే పనులు చేసుకుంటున్నారే...అప్పట్లో తాము చేసింది చాలా పెద్ద పొరపాటని



కొంచెమైన సిగ్గు పడరా? మృగాలకన్నా దారుణంగా వ్యవహరించడం దుర్మార్గం. అప్పుడేమో అడ్డంగా దోపిడీకి పాల్పడి రైతుల నోళ్లు కొట్టారు.... ఇప్పుడు రైతులు చేసుకుంటున్న పనులపై రోజూ పిటీషన్లు పెట్టడమే పనిగా పెట్టుకున్నారు . పూడిక తీయని కాలువలకు నీళ్లు వదిలి గత ఏడాది రెండో పంట సమయంలో 30 టీఎంసీల నీటిని బురదలో కలిపేశారు. సాగునీటి పారుదలలో కీలకమైన లస్కర్లకు జీతాలు కూడా ఇప్పించలేకపోయినోళ్లు ఇప్పుడు ఏదేదో



మాట్లాడుతున్నారు. మొదటి పంటలో మూడు లక్షల ఎకరాల్లో పంట లేకుండా చేశారు. కొంచెమైనా మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారు. అడ్డగోలుగా మాట్లాడుతున్న వైసీపీ నాయకులు ఊళ్లలోకి రైతుల మధ్యలోకి వెళ్లండి. ఎవరి హయాంలో కాలువలో బాగుపడ్డాయో తెలుసుకోండి. అన్నం పెట్టే రైతుల విషయంలో దుర్మార్గంగా వ్యవహరిస్తే ప్రజలే కాదు దేవుడు కూడా క్షమించరని గుర్తుంచుకోండని హెచ్చరించారు.

## విద్యార్థులకు బ్రెయిలీ లిపి షీట్స్ అందజేత





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)
ఇ-ఆంధ్రా బ్యాంకు 101 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ఆంధ్రా బ్యాంకు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఒంగోలు రీజియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు ఒంగోలు కర్నూలు రోడ్డులోని గుడ్ న్యూస్ మినిస్ట్రీస్ అంధుల పాఠశాల లోని విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అరేంజ్ చేసి బ్రెయిలీ లిపి షీట్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీఆర్ఈఏ వైస్ ప్రెసిడెంట్ పి.కె రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్రసమరయోధులు భోగరాజు పట్టాభి సీతారామయ్య ఆంధ్రా బ్యాంకును స్థాపించి 101సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ ఆవిర్భావ వేడుకలు దేశావ్యాప్తంగా ఏబీఆర్ఈఏ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని తెలిపారు. ఆంధ్రా బ్యాంకు యూనియన్ బ్యాంకులో విలీనం అయినప్పటికీ పట్టాభి సీతారామయ్యని స్మరించుకుంటూ, ఆంధ్రా బ్యాంకు ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకొంటూ ఈ సామాజిక సేవా కార్యక్రమాలను చేసుకొంటూ వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీఆర్ఈఏ వైస్ ప్రెసిడెంట్ పి కె రాజేశ్వరరావుతో పాటు డీజీఎస్ సీబీ రావు ఈసీ మెంబర్స్ యువీ రత్నం, వి పార్ధసారధి, పి.అంజనేయులు, సభ్యులు హేమంత్ ఎస్.జోషి, ఎన్.మణివరకుమార్, డీవీ రత్నం, కె తానీషా, ఎమ్ పిచ్చయ్య, బి యమ్ యన్ స్వామి,టి. పాండురంగారావు, రఘునాథ్, యుబీఐ సీనియర్ మేనేజర్ టి పోలయ్య పాల్గొన్నారు. యువీ రత్నం మాట్లాడుతూ ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య జన్మదినమైన నవంబర్ 24 నుండి 30వ తేదీ వరకు దేశావ్యాప్తంగా ఏబీఆర్ఈఏ తరపున ఆంధ్రా బ్యాంకు ఆవిర్భావ వేడుకలు జరుగుతున్నాయని తెలిపారు.

## డిశంబర్ 1న ప్రకాశం జిల్లా యాదవ కార్తీక వన భోజనాలు

### ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 29)
డిశంబర్ ఒకటవ తేదీ నాడు కొత్తపట్నం లోని నల్లూరి గార్డెన్స్ నందు యాదవ కార్తీక వన భోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యాదవ కులస్తులందరూ పాల్గొని ఐక్యతను చాటాలని శ్రీనివాసులు తెలిపారు. ఉదయాన్నే సముద్ర స్నానం కార్యక్రమం, అనంతరం పూజా కార్యక్రమం జరుగుతుందన్నారు. సభా కార్యక్రమంలో పరిచయ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ పెద్దలు పాల్గొంటారని శ్రీనివాసులు తెలిపారు.

# సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండండి

### విద్యానికేతన్ స్కూల్లో బాల బాలికలకు అవగాహన సదస్సు

### సింగరాయకొండ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హజరత్తయ్య, ఎస్ఐ బి మహేంద్ర విన్నపం




(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, నవంబర్ 29)
మండలం మూలగుంటపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ విద్యానికేతన్ హై స్కూల్లో శుక్రవారం సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హజరత్తయ్య, ఎస్ఐ బి మహేంద్ర, పోలీస్ సిబ్బంది శ్రీ విద్యానికేతన్ హై స్కూల్లో బాల, బాలికలకు సంబంధించిన సైబర్ క్రైమ్ నేరాలపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఆగంతుకులు ఫోన్ చేస్తే గుర్తు తెలియని నెంబర్లు వస్తే వాటిని లిఫ్ట్ చేయరాదని వారు తెలిపారు . మహిళలపై జరుగుతున్న నేరాలు పట్ల ప్రతి ఒక్క స్త్రీ వారి పరిధిలో అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు తారస పడ్డప్పుడు మీ సెల్ ఫోన్లు అడిగితే ఇవ్వరాదని సర్కిల్ ఇన్స్పెక్టర్ హజ రత్తయ్య, ఎస్సై బి.మహేంద్ర బాల,బాలికలకు శుక్రవారం నాడు శ్రీ విద్యానికేతన్ హై స్కూల్లో పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమే గాక ప్రతి ఒక్క విద్యార్థినీ,విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో జిల్లా పోలీస్ బాస్ అధికారి ఆదేశాల మేరకు అధికారులు ఇక్కడ ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల విద్యానికేతన్ స్కూల్ బాల,బాలికలు శుక్లవారు నాడు స్థానిక పోలీసులు తెలియజేసిన వివరాలు పూర్తిస్థాయిలో వారికి అవగాహన ఏర్పడిందని స్కూల్ విద్యార్థినీ,విద్యార్థులు పోలీస్ సిబ్బంది పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భాగంగా సైబర్ నేరాల పట్ల ఏ ఒక్కరు గురి కాకూడదని వారు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ శుక్రవారం శ్రీ విద్యానికేతన్ హై స్కూల్‌లో జరిగిన సైబర్ క్రైమ్ నేరాలు-ఘోరాలు విషయాలపై సింగరాయకొండ పోలీస్ యంత్రాంగం ఈ కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు చేయటం ఎంతో సంతోషముగా ఉందని విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది స్థానిక పోలీస్ చదరంగం పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హజరత్తయ్య, ఎస్ఐ బి మహేంద్ర, ఏఎస్ఐ మహబూబ్ బాషా, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాతృత్వం ఒక వరం దత్తత దానికి మరో మార్గం

### కలెక్టర్ ఓ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 29)
మహిళా శిశు సంక్షేమ శాఖ రూపొందించిన మాతృత్వం ఒక వరం – దత్తత దానికి మరో మార్గం పోస్టర్స్‌ను జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం దత్తత పొందటం అతి సులభం అయిందన్నారు. దత్తత ఎలా పొందాలి అనే అంశాలు,కావలసిన ధ్రువ పత్రాల గురించి పోస్టర్‌లో విశదంగా వివరించారన్నారు. దత్తతకు సంబంధించిన మరింత సమాచారం కొరకు అంగన్వాడీ కేంద్రాల్లో గాని, ఐసీడీఎస్ అధికారులను గాని,జిల్లా బాలల పరి రక్షణ అధికారులను గాని సంప్రదించాలని కోరారు. దత్తత ప్రక్రియను ఆన్లైన్ వెబ్‌సైట్ సీఏఆర్ఏ.ఎన్ఐసీ.ఇన్. ద్వారా చేసు కోవచ్చున్నారు. చట్ట విరుద్ధంగా దత్తత తీసుకున్న వారికి 3 నుండి 7 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్,బాలల సంరక్షణ అధికారి బి సురేష్ పాల్గొన్నారు.

**దత్తతకు మార్గ దర్శకాలు.**

కేంద్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం దత్తత పొందుట అతి సులభతరం దత్తత పొందుటకు అవసరమగు ధృవపత్రాలు పాన్ కార్డ్, ఆదాయ ధ్రువపత్రం, వయస్సు ధ్రువీకరణ పత్రం, దంపతుల ఫోటో, నివాస ధృవపత్రం, వివాహ ధృవపత్రం, ఆరోగ్య ధృవీకరణ పత్రం (హెచ్ఐవీ,వీడీఆర్ఎల్,టీబీ, హెచ్‌బీఎస్ఏజీ) దత్తత పొందుటకు సులభతరమైన ఆరు దశలు

**మొదటి దశ :** దత్తత పొందుగోరు తల్లిదండ్రులు వారి యొక్క పాన్ కార్డు ద్వారా వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవాలి.

**రెండవ దశ :** సిద్ధం చేసుకున్న ధృవపత్రాలను వెబ్సైట్ నందు వారి యొక్క లాగిన్ ఐడి ద్వారా 30 రోజుల్లోపు అప్లోడ్ చేసి సదరు దత్తత ఏజెన్సీ వారికి గృహ అధ్యయన నివేదిక సమయంలో రూ.6,000లు డిడి సమర్పించవలెను.

**మూడవ దశ :** సదరు దత్తత ఏజెన్సీ వారు గృహ అధ్యయన నివేదికను తయారుచేసి వెబ్సైట్ నందు అప్లోడ్ చేయటం.

**నాలుగో దశ :** సదరు అర్జీదారు దారు కోరుకున్న బిడ్డను రిఫర్ చేస్తూ వారి మొబైల్‌కు సమాచారం అందుతుంది. ఆ సమాచారం ప్రకారం 48 గంటల్లోపు వెబ్సైట్ నందు లాగిన్ అయ్యి సదరు బిడ్డను నచ్చితే రిజర్వు చేసుకోవలెను.

**ఐదవ దశ :** రిజర్వ్ చేసుకున్న బిడ్డను 20 రోజుల్లోపు పోలికలు సరిపోల్చుటకు సదరు దత్తత ఏజెన్సీ దగ్గరకు వెళ్లి బిడ్డ నచ్చిందని ఆమోదం తెలియజేసి రూ.50,000 డిడి సమర్పించి బిడ్డను పొందవచ్చును.

**ఆరోవ దశ :** బిడ్డను పొందిన వారం రోజుల్లోపు సదరు దత్తత ఏజెన్సీ వారు దత్తతకు సమర్పించిన ధ్రువ పత్రాలన్నిటిని స్థానిక కుటుంబ న్యాయ స్థానం నందు సమర్పించి కోర్టు ఉత్తర్వులు ప్రతిని పొందాలన్నారు.

# అడ్డంగా బుక్ అయి....ఇప్పుడు బుకాయిస్తామంటే కుదరదు




**సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జగన్మోహన్‌రెడ్డి ముమ్మాటికీ అవినీతికి పాల్పడ్డారు**
**దర్యాప్తు సంస్థల నివేదికలో జగన్మోహన్‌రెడ్డి అని పేరు లేదంట..**
**ఏపీ చీఫ్ మినిస్టర్ అని అన్నారంట..**
**2021లో సీఎం ఆయన కాదా?**
**2014 ధరలతో పోల్చుకుని 2021లో**
**తక్కువకు కొనుగోలు చేశామని చెప్పడం విడ్డూరంగా ఉంది**
**అప్పట్లో ఒక మెగావాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి వినియోగించే**
**ప్యానళ్ల ఖర్చు రూ.15 కోట్లు..**
**ఇప్పుడు అవే ప్యానళ్ల ఖర్చు రూ.50 లక్షలే**
**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 29)**

సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందాల కోసం జగన్మోహన్‌రెడ్డి లంచం తీసుకున్నారని ఎఫ్.బీ.ఐ ఇప్పటికే స్పష్టం చేసిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. నిన్న జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో యూనిట్ రూ.5 కి కొనుగోలు చేస్తే తాను రూ.2.49 కొనుగోలు చేశామని చెప్పుకొచ్చారు. 2014లో ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన సోలార్ ప్యానల్స్ ఇతర పరికరాల కోసం రూ.15 కోట్లు ఖర్చుఅయ్యేది. ఇప్పుడు అవే పరికరాలు రూ.50 లక్షలకు వచ్చేస్తున్నాయి. ఎప్పటికప్పుడు అప్ డేట్ అవుతున్న టెక్నాలజీతో ఇలాంటి పరికరాల ధరలు తగ్గుతున్నాయనే కనీస పరిజ్ఞానం కూడా జగన్మోహన్ రెడ్డికి లేకుండా పోయింది. 1994లో నేను మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో అప్పుడప్పుడే సెల్ ఫోన్లు వస్తున్నాయి..వాకీ టాకీలా ఉండే ఫోన్ ను నేను వాడాను. అప్పట్లో నేను అవుట్ గోయింగ్ కాల్ చేసినా, నాకు ఇన్ కమింగ్ కాల్ వచ్చినా నిమిషానికి రూ.16 పడేది. ఇప్పుడు జస్ట్ మంత్లీ చార్జెస్ చెల్లిస్తే ప్రపంచంలో ఎక్కడికైనా ఉచితంగా చేసుకునే సౌలభ్యాన్ని టెక్నాలజీ తెచ్చిపెట్టింది. టెక్నాలజీ తెచ్చిన మార్పులను జగన్మోహన్ రెడ్డి విస్మరించి 2014 ధరలతో పోల్చి తక్కువని చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. 2021లో గుజరాత్ యూనిట్ రూ.1.99కే సోలార్ విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి యూనిట్ కు 50 పైసలు పెంచి ఒప్పందం చేసుకున్నాడు. అదానీ నుంచి రూ.1750 కోట్లు లంచంగా తీసుకునే 50 పైసలు పెంచి రూ.2.49కి ఒప్పందం కుదుర్చుకున్నారు. జగన్మోహన్ రెడ్డి అప్పట్లో గుజరాత్ కన్నా 10 పైసలో, 20 పైసలో తగ్గించి ఇప్పుడు గొప్పలు చెప్పుకోవుంటే బాగుండేది. 2014 ధరలకు 2021లో పోల్చుకుని తాను గొప్పని చెప్పుకోవడం హాస్యాస్పదం. అదానీ తనకు లంచం ఇచ్చినట్లు ఎక్కడుందని జగన్మోహన్ రెడ్డి బుకాయించడం కూడా విచిత్రమేనన్నారు. అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (సెక్) దర్యాప్తు నివేదికలో ఏపీ చీఫ్ మినిస్టర్ అని స్పష్టంగా ప్రస్తావించిందన్నారు. ఏపీ చీఫ్ మినిస్టర్ ను గౌతమ్ అదానీ కలిసిన ముడుపుల విషయం మాట్లాడిన తర్వాతే సెకీతో ఒప్పందానికి ఏపీ అంగీకరించిందని అజ్యూర్ ప్రతినిధులకు అదానీ గ్రూప్ సమాచారం పంపిందని సెక్ స్పష్టం చేసిందన్నారు. 2021లో ఏపీ చీఫ్ మినిస్టర్ అంటే జగన్మోహన్ రెడ్డి కాదా...ఈ విషయం చిన్నపిల్లలను అడిగినా చెప్పరా..? జగన్మోహన్ రెడ్డిని ఏపీకి మాజీ ముఖ్యమంత్రి అని చెప్పుకునేందుకు కూడా సిగ్గుపడే పరిస్థితి వస్తోందన్నారు. రెండు డజన్ల కేసులతో పన్నెండేళ్లుగా ఈడీ, సీబీఐలు తనను ఏం పీకలేకపోయాయనే దీమాతో జగన్మోహన్ రెడ్డి ఉన్నట్టున్నారు. ఇప్పుడు జగన్ రెడ్డి బుక్ అయింది అంతర్జాతీయ స్థాయిలో..బుక్ చేసింది ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్విస్టిగేషన్(ఎఫ్.బీ.ఐ) అండ్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్(సెకి), అవి ప్రపంచంలోనే అత్యంత ప్రాధాన్యం కలిగినవని మరిచిపోవద్దన్నారు. జగన్మోహన్ రెడ్డి లంచం తీసుకున్నాడని స్పష్టంగా బయటకు వస్తే..అది తాను కాదు..2021లో ఉన్న అప్పటి సీఎం అని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. సీఎంగా జగన్ రెడ్డి చేసిన పాపాలతో రాష్ట్రంతో పాటు ప్రజలు నష్టపోయారు..పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలను కోల్పోయామన్నారు. రెండు డజన్ల కేసుల సంగతేమో కానీ...ఈ కేసుకు సంబంధించి మాత్రం కొద్ది నెలల్లోనే జగన్మోహన్ రెడ్డి ఫలితం అనుభవించక తప్పదన్నారు.

## ఉలవపాడు పాపయ్య గుంట ఆక్రమణల సందర్శన

### సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 29)**

మండల కేంద్రమైన ఉలవపాడు పాపయ్యగుంట భూమి లో భాగంగా జాలమ్మ గుడి, సొసైటీ ఆఫీసు, బ్రహ్మంగారి గుడి, వాటర్ ట్యాంక్, ఆక్రమణలో ఉండగా గతంలో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు రెండుసార్లు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ ఫిర్యాదు మేరకు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ శుక్రవారం పాపయ్యగుంట ఆక్రమణకు గురికాబడిన ప్రదేశాన్ని సందర్శించారు. ఈ ఆక్రమణ గురించి ఎమ్మార్వోకి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వి లావణ్య, వీఆర్వో ఎం పవన్ కుమార్, సర్వేయర్ మురళీకృష్ణ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పండుగ

### కమిషనర్ వేణుబాబు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 29)**

నవంబర్ 1 ఆదివారం కావడం వలన ఒక రోజు ముందుగానే పెన్షన్ దారులు అందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేయడం జరుగుతుందని మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల పురపాలక సంఘ పరిధిలో నవంబర్ 2024 నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ది 30 -11 -2024 న ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేయబడును. లబ్ధిదారులు అందరూ ఇంటి వద్దనే ఉండవలసినదిగా తెలియజేయడమైనది. పురపాలక సంఘ పరిధిలో 106 మంది సచివాలయల సిబ్బందితో 647 మంది పెన్షన్దారులకు సుమారు రూ.2 కోట్ల 77 లక్షల 93 వేల రూపాయలు పంపిణీ చేయబడును. సెప్టెంబర్, అక్టోబర్ 2024 నెలలో పింఛను తీసుకొని లబ్ధిదారులకు సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల నగదు మొత్తాన్ని పంపిణీ చేస్తారని తెలిపారు.

## పది రోజుల్లోగా రీసర్వే గ్రామసభల దరఖాస్తులు పరిష్కరించాలి

### రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కార్తీక్





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 29)**

రీసర్వే సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను పది రోజుల్లోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కావలి, కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, సర్వేయర్లతో జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రీసర్వేలో రైతుల పేర్లు తప్పుగా నమోదు కావడం, విస్తీర్ణం తేడా రావడం వంటి పలు రీ సర్వే సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఎఫ్ లైన్ సర్వే, పట్టా సబ్ డివిజన్ దరఖాస్తులు సర్వేయర్ లాగిన్‌లో పెండింగ్ ఉండకూడదన్నారు. అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల పరిష్కారంపై దృష్టిపెట్టాలన్నారు. అన్ని అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో సాంకేతికంగా ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రెవెన్యూ అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేసి భూసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, కావలి ఆర్డీవో వంశీకృష్ణ, తహశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించండి

### ఏఈ లిఖిత్ రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, నవంబర్ 29)**

మండలంలోని ఆదురుపల్లిలో విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించమని విద్యుత్ శాఖ ఏ.ఈ లిఖిత్ రెడ్డి గ్రామస్తులను కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి స్కానర్ ద్వారా విద్యుత్ బిల్లులను చెల్లించే విధానం తెలియజేశారు.పాత బకాయిలు ఉన్న వారి వద్ద విద్యుత్ బిల్లులు కట్టించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ లిఖిత్ రెడ్డి,లైన్ మెన్,విద్యుత్ శాఖ సిబ్బంది,నెల్లూరు డివిజన్ ఆఫీసు నుండి బకాయిలు వసూలు నిమిత్తం వచ్చిన ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆరామ క్షేత్రం ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 29)**

ఒంగోలు నగరంలోని 31 డివిజన్ గద్దలగుంటలో ఒంగోలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆరామ క్షేత్రంను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా








ఆయన మాట్లాడుతూ 31 డివిజన్‌తో పాటుగా చుట్టుపక్కల ప్రాంత ప్రజలు కూడా ఈ ఆరామ క్షేత్రం ఉపయోగపడే విధంగా నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. 2018లో35 లక్షల రూపాయల వ్యయంతోఈ నిర్మాణం 80% పూర్తి చేసామని మిగిలిన 20 శాతం ఐదు సంవత్సరాలలో గత ప్రభుత్వం పూర్తి చేయలేకపోయారు అన్నారు.మరల ఆరు నెలల్లోఈ నిర్మాణాలను మొత్తం కంప్లీట్‌గా పూర్తి చేసి అందుబాటులో తీసుకురావడం జరిగిందని అన్నారు. ఎంతోమంది ఇల్లు లేక అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటారని , అలాంటి వారిలలో ఏదైనా ఆ శుభం జరిగితే ఎక్కడికి వెళ్లాలో అర్థం కాక ఇబ్బందులు పడుతుంటారని అలాంటివారు ఇక్కడ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, అసిస్టెంట్ కమిషనర్ రాంభూపాల్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు,స్థానిక నాయకులు నత్తల కనకారావు,మాజీ ఏఎంసి చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు, బండారు మదన్, రాయపాటి అజయ్, చిరంజీవి, కార్పొరేటర్ అంబూరి శ్రీనివాసరావు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## సంస్థలకు భూకేటాయింపులపై ముగిసిన కేబినెట్ సబ్ కమిటీ


### మంత్రి పొంగూరు నారాయణ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 29)**

రాజధానిలో సంస్థలకు భూకేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం ముగిసింది. ఈఎస్ఐ ఆసుపత్రితో పాటు మెడికల్ కాలేజీ ఏర్పాటుకు 20 ఎకరాలు కేటాయింపునకు సబ్ కమిటీ ఆమోదం తెలిపింది. గత టీడీపీ ప్రభుత్వంలో కేటాయించిన పలు సంస్థలకు సమయం ముగియడంతో మరోసారి గడువు పొడిగించారు. సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్స్ అండ్ డిజైన్ కు 5 ఎకరాలు కేటాయించారు. ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ కి 0.8 ఎకరాలు కేటాయింపు, బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ కు 15 ఎకరాలు కేటాయింపు, లార్సన్ అండ్ టర్బో స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కి 5 ఎకరాలు కేటాయించగా, బ్రహ్మకుమారి ఎడ్యుకేషన్ సొసైటీ కి 10 ఎకరాలు కేటాయించారు. టీటీడీకి గతంలో కేటాయించిన 25 ఎకరాలకు పూర్తి అంగీకారం తెలిపింది. 131 మందికి గతంలో భూములు ఇచ్చాం.. వాటితో పాటు కొత్త వారికి కూడా భూములు ఇస్తున్నామన్నారు. గతంలో ఇచ్చిన వారికి అప్పటి ధరలకే భూములు ఇస్తున్నామన్నారు. ధరల అంశంలో ఒక పాలసీ తయారు చేస్తామన్నారు. వచ్చే నెలాఖరులోగా భూకేటాయింపులు పూర్తవ్వాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ డిసెంబరు నెలాఖరుకల్లా 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, మిగతా టవర్ల నిర్మాణాలు కు టెండర్లు పూర్తవుతాయి. వచ్చే జనవరి నుంచి రాజధానిలో పనులు మొదలవుతాయన్నారు.








On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## మహిళా సాధికారత, బాలల అభివృద్ధి పై అవగాహన కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, చేజర్ల, నవంబర్ 29)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, ఆదురుపల్లి చేజర్ల మండలంలో మహిళా సాధికారత, బాలల అభివృద్ధిపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్త్రీ, శిశు సంక్షేమ సాధికారత శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి హేన సుజన్ సూచనలు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, బేటి బచావో బేటి పడావో, బాల్య వివాహాలు అరికట్టడం, బ్యాడ్ టచ్,గుడ్ టచ్, రక్తహీనత వలన కలిగే నష్టాల గురించి తెలియపరిచామన్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది బాలవివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరణ సమావేశం నిర్వహించారు, మహిళలకు మరియు పిల్లలకు అందుబాటులో చైల్డ్ అండ్ ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి, 1098,181,112 ఉన్న చట్టపరమైన రక్షణలో మరి సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐదవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులు మరియు, ప్రిన్సిపల్. శైలజ కుమారి, టీచర్స్, నాగలలిత, పి. గజలక్ష్మి,సఖి వన్ స్టాప్ సెంటర్ నుంచి పారా లీగల్, ఎన్.ప్రశాంతి, సోషల్ కౌన్సిలర్ టి. కమల, కేస్ వర్కర్, జి.సాధన, ఐసిడిఎస్ సీడీపీఓ గారు పి. సునీలత, అంగన్వాడీ టీచర్స్,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిసి రోడ్డు, సైడు కాలువల నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీడీవో జగదీష్, జేఈ జాలయ్య



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, నవంబర్ 29)

మండల కేంద్రమైన మర్రిపూడి ఎస్సీ కాలనీలో 15 లక్షల రూపాయలు ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్లను,సైడ్ కాలువల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జగదీష్, పంచాయతీరాజ్ శాఖ జె.ఇ జలయ్యలు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జాలయ్య మాట్లాడుతూ 55 మీటర్లు సీసీ రోడ్డు, 260 మీటర్లు సైడ్ కాలువ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు, నిర్మాణ పనులు పరివేక్షణలో సచివాలయం సిబ్బంది కూడా ఉంటారని జానయ్య తెలిపారు. సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ అమృతవల్లి కూడా ఉన్నారు.

# వీలైనంత త్వరగా ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 29)

ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పొదిలి మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శోభన్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రజలకు చక్కని సేవలు అందించాలని సూచించారు. ప్రజలను పనుల నిమిత్తం కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దన్నారు. వీలైనంత త్వరగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కృష్ణారెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, పొదిలి మండల,



పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గనుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగేశ్వరరావు, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎం భాష, మాజీ ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, మువ్వ కాటం రాజు, మండల పార్టీ ప్రధాన కార్యదరి కాటూరి శ్రీను, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ఆదరించండి

## మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 29)

పొదుపు మహిళలచే సొంతంగా తయారు చేసిన ఉత్పత్తులను, వారు అమ్మే వస్తువులను కొనుగోలు చేసి వారు వ్యాపార రంగంలో ఎదిగేందుకు ప్రోత్సాహం అందించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం స్థానిక పులి వెంకటరెడ్డి పార్క్ వద్ద ఏర్పాటు చేసిన మెప్మా బజార్ ను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కమిషనర్ డానియేల్ జోసెఫ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు తోడ్పాటును అందిస్తుందన్నారు,మహిళలు స్వశక్తితో వ్యాపార రంగంలో ఎదిగేందుకు వారికి బ్యాంకుల ద్వారా సున్నా వడ్డీకే రుణాలు అందిస్తుందని ప్రతి ఒక్కరూ ఆ రుణాలు సక్రమంగా వినియోగించుకుని వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలన్నారు.మున్సిపల్ కమిషనర్ డానియేల్ జోసెఫ్ మాట్లాడుతూ పట్టణంలోని మహిళలు తమ ఉత్పత్తులను అమ్ముకునేందుకు ఈ మెప్మా బజార్ లను ప్రతి నెల రెండురోజులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ మెప్మా బజార్ లో బయట మార్కెట్ ధర కంటే తక్కువే లభిస్తాయన్నారు. అంతే కాకుండా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్లైన్ ద్వారా విక్రయించుకునేందుకు ఓఎన్‌డీసీ యాప్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ప్రజలు ఈ మెప్మా బజార్‌లో వస్తువులు కొనడం వలన తక్కువదరతో పాటు నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చని ప్రజలు ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసి మహిళలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, ఫిరోజ్, దొరసాని, పార్వతి, మెప్మా సిబ్బంది రఘు, రమణమ్మ, దీప్తి,హనీఫా, మిస్కిన్, మెప్మా మహిళలు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# రావూరి మరియబాబుకు పరామర్శ

## రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించిన వైసీపీ ఇంచార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 29)

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో గల దేవాంగనగర్ కు చెందిన పాస్టర్ రావూరి స్టీపెన్, శాంతి కుమారిల కుమారుడు రావూరి మరియబాబు మెదడు సమస్య తో బాధపడుతూ ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఈరోజు పరామర్శించి రూ.25 వేలు ఆర్థిక సహాయం చేసి, ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి త్వరగా కోలుకోవాలని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, హెచ్ఎంపాడు మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, కౌన్సిల్లర్ దాసరి మురళి, కో ఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, ఆదినారాయణరెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, సర్పంచ్ పాశం కొండయ్య, కస్తాల బాలాజీ, ఉడుముల లక్ష్మీ నారాయణరెడ్డి, చాంద్ బాషా, ముఖరంజాన్ బాషా, మదార్ వలి, తాతపూడి నాని, ఈర్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గత వైసిపి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం

## ఆర్టీసీని అప్పులు ఊబిలోకి నెట్టింది

## ఆర్టీసి నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 29)

జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన పాలనంత తూతూ మంత్రంగా సాగించాడని, అప్పట్లో అభివృద్ధి జరిగింది అంటే కేవలం కేంద్ర ప్రభుత్వ పథకాలు మాత్రమే ప్రజలకు అందాయని అన్నారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి శుక్రవారం డిఆర్ ఉత్తమ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎవరి మాట వినకుండా ఆర్టీసీని ఏ విధమైన అభివృద్ధి పరచకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించకుండా నియంతృత్వ పాలన కొనసాగించిన గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని ఆయన ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీసం బస్సులు కూడా వెళ్లలేని దయనీయమైన స్థితికి రోడ్లను తీసుకొచ్చారని ఆయన విమర్శించారు. తాను ఆర్టీసీ చైర్మన్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద నుండి నెల్లూరు జిల్లాలోని మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఎమ్మెల్యేలతో కలసి అభివృద్ధిపరిచేందుకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

**రిటైర్డ్ ఉద్యోగుల అవస్థలు వర్ణనా తీతం :** అన్ని శాఖలలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు లాగానే ఆర్టీసీలో పనిచేసి రిటైర్డ్ ఏ సమయానికి వారికి రావలసిన ప్రాఫిట్స్ పెన్షన్ సమయానికి రాక సంవత్సరాలపాటు కార్యాలయాల చుట్టూ తిరగటం జరిగిందన్నారు. ఇక ముందు అలా లేకుండా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. ఇప్పటికిప్పుడే అన్ని చేసేస్తానని నేను చెప్పలేనని అన్నారు. క్రమేణ ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజలకు మెరుగైన రవాణా వ్యవస్థను కల్పించే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు, ముక్కు రాధాకృష్ణ గౌడ్, గిరి కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలు సక్రమంగా నిర్వర్తించకపోతే కఠిన చర్యలు

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 29)



అంగన్వాడి కేంద్రాల్లో చిన్నపిల్లలకు నాణ్యమైన విద్య , పౌష్టికాహారముతో కూడిన భోజనం అందించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.శుక్రవారం కనిగిరి పట్టణములోని 11వ వార్డు ఎస్టి కాశిరెడ్డి కాలనీ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం భోజన నమోదు టైం టేబుల్ భోజనం మెనూ, ఫుడ్ స్టాకు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే గుడ్లు నాణ్యతను స్వయంగా పరిశీలించి, ఫ్రీ స్కూల్ పిల్లలు హాజరు పట్టిక గర్భిణీలు బాలింతలు హాజరు నమోదు అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలు ఎత్తులు బరువులను ఆయన స్వయంగా పరిశీలించి అవకతవకలు జరిగితే సహించేది లేదని కఠినంగా అంగన్వాడి టీచర్ కు హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాణ్యమైన పప్పులు నూనె గుడ్లు, ఖర్జూరాలు బాలామృతం తదితర ఆహార పదార్థాలు సక్రమంగా అందించక పోతే సహించేది లేదన్నారు. అంగన్వాడి కేంద్రంలో టీచర్ సమయపాలన పాటిస్తూ చిన్నపిల్లల పట్ల ప్రేమాను రాగాలతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించకపోతే ప్రభుత్వ ఉన్నతాధికారి దృష్టికి తీసుకువెళ్లి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.అనంతరం అంగన్వాడి కేంద్రంలో విద్యుత్తు లేక ఇబ్బంది పడుతున్నామని అంగన్వాడీ టీచర్ మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకురాగా వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరగా విద్యుత్ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ దుర్గ స్థానిక నాయకులు అంజయ్య మురళీకృష్ణ పాల్గొన్నారు.



